నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
బుధవారం ఏప్రిల్ 09, 2025 www.navatelangana.com

న్యూ విజన్ విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ - నకిరేకల్



నాసా ఆధ్వర్యంలో నిర్వహించిన స్పేస్ కాంటెస్ట్ లో న్యూ విజన్ పాఠశాలకు చెందిన మొత్తం 33 మంది విద్యార్థులు నాసా నుండి ప్రశంస పత్రాలు, బహుమతులు గెలుపొందారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. అశోక్ కుమార్ తెలిపారు. పాఠశాలలో 8 9 తరగతులు చదువుతున్న విద్యార్థులు నాలుగు బృందాలుగా ఏర్పడి నాలుగు నెలల పాటు నాలుగు ప్రాజెక్టులపై రీసెర్చ్ చేసి నాసాకు పంపించారని తెలిపారు. ఈ ప్రాజెక్టు రూపకల్పనలో పైన్సు ఉపాధ్యాయులు గైడ్ గా వ్యవహరించారన్నారు. వివిధ అంశాలలో 33 మంది విద్యార్థులు ప్రాజెక్టులు రూపొందించి నాసా ఆధ్వర్యంలో సత్కరించబడినారన్నారు. సత్కరించబడిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించినట్లు తెలిపారు.

న్యాయవాదిపై దాడికి ఖండన

- విధులను బహిష్కరించిన న్యాయవాదులు

నవతెలంగాణ - మిర్యాలగూడ



హైదరాబాద్‌లోని న్యాయవాది ముజ్తాబపై జరిగిన దాడి ని ఖండిస్తూ మంగళవారం మిర్యాలగూడ కోర్టులో న్యాయవాదులు విధులకు బహిష్కరించి రోడ్డుపై రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. దాడి చేసిన వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి రామ కృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎండి ఇబ్రహీం, సెక్రటరీ వేల్పూరి ,పవన్ కుమార్, గుమారు శ్రీను, నేతి సత్యనారాయణ, లింగం పల్లి శ్రీనివాస్, విజయ సారథి, కొంకా వెంకన్న, భాస్కర్, రవి నాయక్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



మద్దతు ధర ఇవ్వాలని రైతుల ధర్నా

- పోలీసుల జోక్యంతో ఆందోళన విరమణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలని రైతులు ధర్నా చేసిన ఘటన మంగళవారం సాయంత్రం వేములపల్లి మండలంలోని మహేజ రైస్ మిల్ వద్ద చోటుచేసుంది. మంగళవారం సాయంత్రం సుమారు 100 ట్రాక్టర్లు హెచ్ఎంటి, చింటూ రకం ధాన్యం తో రాగ 2 గంటలకు పైగా ధాన్యం కొనుగోలు చేయక పోవడం తో ఆందోళన కు దిగారు. మిల్లు వద్ద పెద్ద ఎత్తున రైతులు గుమ్మిగూడి ఆందోళన చేయగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.దీంతో వేములపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని రైతులను శాంతింపజేశారు. రైస్ మిల్లు యజమానితో మాట్లాడి ధాన్యం కొనుగోలు చేయాలని సూచించడంతో కొనుగోలుకు అంగీకరించడంతో ఆందోళన విరమించుకున్నారు. హెచ్ఎంటి రకం ధాన్యానికి 2100, చింటు సన్న రకం ధాన్యానికి 2200 నుంచి 2300 వరకు ధర చేశారు. దీంతో అక్కడికి వచ్చిన ధాన్యాన్ని అంతా కొనుగోలు చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వేములపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు బందోబస్తు నిర్వహించారు.

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- తిప్పర్తి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

నవ తెలంగాణ - నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి నూటికి నూరు శాతం హాజరు ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, సమస్యలను ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మమత ద్వారా అడిగి తెలుసుకున్నారు. పి హెచ్ సి బిల్డింగ్ పురాతనమైందని, కొత్త భవనం మంజూరు చేయాలని, అలాగే ప్రస్తుతం ఉన్న ప్యూరిఫైయర్ తాగునీటి యంత్రం సరిగా పనిచేయడం లేదని, డెలివరీ చేసేందుకు టేబుల్లు, ఆటో క్లేవ్స్ తదితర పరికరాలు కావాలని డాక్టర్ మమత జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా, జిల్లా కలెక్టర్ వాటిని మంజూరు చేసేందుకు అంగీకరించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా డెలివరీలతో పాటు, పేద ప్రజలకు ఇబ్బంది లేకుండా వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కు , సిబ్బందికి సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ ను ,లైబ్రరీని పరిశీలించారు.మోడల్ స్కూల్ లో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు విషయమై ఆమె మోడల్ స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినిలతో మాట్లాడారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, మండల అధికారులు, తదితరులు ఉన్నారు.

సన్నబియ్యం పథకం అమలు పేదలకు వరం

- రాష్ట్ర శాసనమండలి చైర్మెన్

నవతెలంగాణ - నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



సన్నబియ్యం పథకం అమలు పేదలకు వరం అని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , అన్నారు.. మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో తెల్లరేషన్ కార్డు లబ్ధిదారుడైన పట్ల జనార్దన్ ఇంట్లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసిన సన్నబియ్యంతో సహపంక్తి భోజనాలు చేశారు ఈ కార్యక్రమంలో డెయిరీ రాష్ట్ర చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవ తెలంగాణ నకిరేకల్



రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నోముల గ్రామంలో ఎన్జీఎస్ఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బస్తాకు కనీస మద్దతు ధర చెల్లించే విధంగా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందన్నారు. కనీస మద్దతు ధర వ్యవహారంలో అవకతవకలకు పాల్పడితే సహించమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వర్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్ సామ సత్తిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వరకాంతం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు కుంచం రమణమ్మ సోమయ్య, బాదిని వెంకటరమణ, మాజీ ఎంపీటీసీలు సామ మల్లమ్మ, యాస లక్ష్మమ్మ, నాయకులు సామ రవీందర్ రెడ్డి, యాస కరుణాకర్ రెడ్డిపాల్గొన్నారు.

మండలంలోని వల్లభాపురం, మంగళపల్లి గ్రామాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచుపల్లి గంగాధర్ రావు, పీఏసీఎస్ డైరెక్టర్ సైదులు, మాజీ ఎంపీటీసీ బచ్చుపల్లి పద్మ రవీందర్ రావు, మాజీ ఎంపీటీసీ యాస్మిన్ బేగం నియామ్, నాయకులు అంబటి జితేందర్, ముచ్చపోతుల సైదులు, కడింగు నరేష్, నాగిరెని రమేష్, బి. మునీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పంపిణీ పేదలకు వరం లాంటిదని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మంగళపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. అనంతరం రూ. 5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా ప్రతి పేదవానికి లబ్ధి చేకూరుతుందన్నారు. గ్రతం కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వర్‌రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బచుపల్లి గంగాధర్ రావు, డైరెక్టర్ జి. సైదులు, మాజీ ఎంపీటీసీ బచ్చుపల్లి పద్మ రవీందర్ రావు, రేషన్ డీలర్ బి. మునీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిరేకంటి ఏసు పాదం, నకిరేకంటి నరేందర్, గాదగోని కొండయ్య పాల్గొన్నారు.



పెంచిన గ్యాస్ పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్

నవతెలంగాణ-కట్టంగూర్

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ రూ.50 , పెట్రోల్, డిజిల్ రూ.2 ధరలు తగ్గించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని ఆ సంఘం ఆధ్వర్యంలో సుభాష్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు దుర్భర జీవితాలు గడుపుతున్నారు, మళ్ళీ ధరలు పెరుగుదల వల్ల ప్రజల జీవితాలు అంధకారంగా మారుతాయన్నారు. అంతర్జాతీయంగా చమురు, గ్యాస్ ధరలు తగ్గడం వల్ల ధరలు తగ్గియాల్సి పోయి పెంచడం దుర్మార్గమైన చర్య. ధరలు పెరగడం వల్ల మధ్య తరగతి, నిరుపేద్యులు బతుక లేని పరిస్థితి ఈ ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. వెంటనే పెంచిన ధరలు తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నల్గొండ పట్టణ అధ్యక్షుడు పాలడి కార్తీక్, కార్యదర్శి గుండాల నరేష్, నాయకులు బీమగాని గణేష్, రామక్రిష్ణ, గడ్డపాటి రఘు వరన్, భోగరి సుకుమార్, బండ మహేష్,సతీష్,రాము, గోలి తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న రైతులకు త్వరలో పట్టాలు

- అసైన్మెంట్ కమిటీ సమావేశంలో సబ్ కలెక్టర్, ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ



అర్హత ఉన్న రైతులందరికీ త్వరలో పట్టాలు అందజేస్తామని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని తిరుమలగిరి సాగర్ మండలంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న భూముల పంపిణీ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా పట్టాలు పంపిణీ చేసేందుకు అసైన్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ సర్వే సిబ్బంది తో మాట్లాడి ఆయా గ్రామాల్లో ప్రభుత్వ భూములలో సర్వే చేసినట్లు తెలిపారు.అసైన్ మెంట్ కమిటీలో తిరుమలగిరి సాగర్ మండలం నందు 13 గ్రామాలకు సంబంధించి ప్రభుత్వ భూములలో కాస్తు కబ్జా కలిగి యుండి సేద్యం చేయుచూ అర్హత కలిగిన సుమారు 4500 మందికి సుమారు 4000 ఎకరాలకు లావుని పట్టాలు జారీ చేయుటకు గాను ఆమోదించినట్లు తెలిపారు. త్వరలో అర్హులకు అసైన్ మెంట్ పట్టాలు జారీ చేయడం జరుగుతుందన్నారు.ఈ ప్రాజెక్టులో భాగంగా ఇంతవరకు ధరణి లో నమోదు కానటువంటి పరేడ్, ఉదాహా నెంబర్లను కూడా గుర్తించి ధరణి ఆన్ లైన్ కి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, పైలెట్ ప్రాజెక్టు టీం లీడర్లు ,తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ధాన్యం కొనుగోలు పై పర్యవేక్షణ

మిల్లుల వద్ద రెవెన్యూ అధికారులకు విధులు

రైస్ మిల్లుల వద్దకు వచ్చే రైతుల ధాన్యానికి మద్దతు ధర ఇచ్చే విధంగా చర్యలు తీసుకునేందుకు నేటి నుంచి రెవెన్యూ అధికారులను మిల్లుల వద్ద విధులు నిర్వహించాలని సబ్‌కలెక్టర్ నారాయణ్అమిత్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశానుసారం రైస్ మిల్లుల వద్ద రైతులకు మద్దతు ధర అందించే విధంగా సబ్ కలెక్టర్ రెవెన్యూ అధికారులను నియమించారు. మిల్లుల వద్ద ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు ఉంటే సంబంధిత అధికారులే పరిష్కరించాలని, ఏదైనా మిల్లు వద్ద అధికంగా ట్రాక్టర్లు వచ్చినట్లయితే ఇతర మిల్లులకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లుల వద్ద రెవెన్యూ అధికారులు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు పర్యవేక్షణ చేస్తూ ధాన్యం దిగుమతులు త్వరగా అయ్యే విధంగా చేయాలన్నారు. పామ్-బి రిజిస్టర్‌లో ధాన్యం కొనుగోలు వివరాలను నమోదు చేయాలన్నారు.

రెండు కార్లు ఢీ-ఒకరు మృతి

- పలువురికి గాయాలు

నవతెలంగాణ-కట్టంగూర్



ఎదురుగా వస్తున్న కారును మరో కారు ఢీ కొట్టడంతో ఒకరు మృతిచెందగా పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘటన మంగళవారం ఉదయం నల్గొండ జిల్లా కేంద్రంలోని నార్కట్‌పల్లి-అద్దంకి రహదారి పానగల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి లెప్రసీ కాలనీ వద్ద జరిగింది. టూ టౌన్ ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ... గుంటూరు జిల్లా దాచేపల్లి నుంచి AP 39 - Dz 1445 నెంబరుగల కిరాయి కారులో షేక్ ఫిరోజ్, అతని కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఉమ్రా గురించి హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్తున్నారు. నల్లగొండ పానగల్ పై ఓవర్ బ్రిడ్జి ముందు లెప్రసీ కాలనీ వద్దకు రాగానే హైదరాబాద్ వైపు నుంచి TS 08 HF 5115 నెంబరు గల వాగనర్ కారు డ్రైవర్ అతివేగంతో వస్తూ ఎదురుగా వస్తున్న కారును ఢీ కొట్టింది. కారుపై పల్టీకొడుతూ రోడ్డు అవతలివైపు పడింది. దీంతో కారులో ఉన్న వారికి బలమైన రక్త గాయాలయ్యాయి. యాక్సిడెంట్ చేసిన కారు డ్రైవర్ కి, డ్రైవర్ తల్లిదండ్రులకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్ సహాయంతో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కారు డ్రైవర్ తండ్రి పిదురు రఘురాం మూర్తి మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- తహసీల్దార్ శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవూర



అన్ని ప్రభుత్వశాఖల అధికారుల సమన్వయంతో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పోషణ పక్వాడ కార్యక్రమం అమలు పై పెద్దవూర అంగన్వాడీ సూపర్ వైజర్లకు అవగాహన కల్పించారు.అనుమల ప్రాజెక్ట్ పరిధిలో పోషణ పక్వాడ కార్యక్రమం నేటినుండి నుండి 22వతేదీ వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.మాధ్యూల్ అమలు ద్వారా పోషకాహార లోపం నివారించడం,పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలివిధానం పై థీమ్ లను అనుసరించి వివిధ రకాల కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి నరేష్, ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, అనుమల ప్రాజెక్టు సీడీపీఓ ఉదయ శ్రీ, సూపరింటెండెంట్ హఫీజ్ ఖాన్,అంగన్వాడీ సూపర్ వైజర్లు వెంకాయమ్మ, శశికళ, గౌసియా బేగం పాల్గొన్నారు.

దోపిడీకి గురవుతున్న రైతులు

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరెల్లి వెంకటేశ్వర్లు


నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



రైతులు విత్తనం నాటిన నుండి పంట నమ్మే వరకు అనేక రూపాల్లో దోపిడీకి గురవుతున్నారని ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు చేసి ఆచరణలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నదని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం అనుముల ,తిరుమలగిరి సాగర్ మండలాలలోని వివిధ ఐకేపీ సెంటర్లను పరిశీలించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీరా పంట అమ్ముకునే ముందు ఐకేపీ సెంటర్ల రైతులకు సన్నరకానికి బోనస్ అందిస్తున్నారన్నారు. రైతులు ఐకేపీ సెంటర్లో వారం రోజులపాటు ఎండ బెట్టాలంటే వర్షాలతో తడిసి ముద్ద అయితే పూర్తిగా నష్టపోతామని అందుకే మిల్లర్లకు అమ్ముతున్నామని రైతులు చెబుతున్నారన్నారు. ప్రభుత్వం మిల్లర్లు కొనుగోలు చేసిన ధాన్యాన్ని కూడా బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బన్ రెడ్డి నాగిరెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, రైతులు వెంకన్న ,యాదగిరి ,రాములు తదితరులు పాల్గొన్నారు.

ఒలంపియాడ్‌లో శిష్య స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్



ఇటీవల సుచిరిండియన్ ఫౌండేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్ పరీక్షలో పట్టణంలోని శిష్య ది స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఆయన మాట్లాడుతూ కె. దీపక్ రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు,జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్, కీర్తన రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు, జిల్లా స్థాయిలో 1వ ర్యాంకు సాధించిన విద్యార్థినిలు ఎస్.శ్రీవల్లి, జి.దేవాన్స్,రాష్ట్ర స్థాయిలో 5వ, జిల్లా స్థాయిలో 2వ ర్యాంకు సాధించిన విద్యార్థిని డి.నేహశ్రీ సాధించడంతోపాటు రూ.15వేల నగదు బహుమతి పొందారని, అదేవిధంగా 56 మంది విద్యార్థులు 85శాతంతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన అంధవిద్యార్థులను అభినందించిన మంత్రి

నవతెలంగాణ- కొండమల్లేపల్లి



మార్చి 28వ తేదీన కేరళలోని త్రివేండ్రంలో నిర్వహించిన జాతీయస్థాయి మూగ, చెవిటి విద్యార్థుల క్రీడా పోటీల్లో కొండమల్లేపల్లి సోలిడార్ బధిరుల పాఠశాల విద్యార్థులు పాల్గొని జాతీయస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంగళవారం హైదరాబాద్‌లోని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో ఆయనను కలవగా వారు విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం విద్యార్థులకు 20 వేల రూపాయల నగదును బహుమతిగా అందజేసి నేటి పోటీ ప్రపంచంలో ప్రతిభ చాటడానికి అంగవైకల్యం అడ్డు రాదని బుద్ధి బలమే గొప్పదని అన్నారు. అంధవిద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. విద్యార్థుల వెంట పాఠశాల నిర్వాహకులు దార్ల భాస్కర్, ఉపాధ్యాయులు సురేష్ కుమార్, చంద్రయ్య ఉన్నారు.

ప్రభుత్వ బడుల్లో వృత్తి విద్య సాధికారత ప్రారంభం

నవతెలంగాణ- చండూరు



ప్రభుత్వ బడులలో వృత్తి విద్య సాధికారత - 2025 కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ఊట్కూరు సుధాకర్ రెడ్డి మంగళవారం చండూరు మొదటిసారిగా చండూరు జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై స్కూల్ స్థాయి పిల్లలను ఆకర్షించడానికి నాణ్యతతో కూడిన ఆధునిక శిక్షణతో కూడిన విద్యను చండూరు జెడ్ పి హెచ్ ఎస్ లో వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇ ఈ కార్యక్రమంలో యూపీఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎల్ల లేల్లం, భూతం ముత్యాలు, దోటి మధుమోహన, సి ఆర్ పి మహేష్, సైదులు, యుపిఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ- చండూర్



ఈనెల 19న నిరవధిక సమ్మె గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నాంపల్లి శంకర్ అన్నారు. ఆ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి,యాదగిరికి సమ్మె వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంచాయతీ సిబ్బందికి సమయానికి వేతనాలు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామపంచాయతీ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. జీవో నెంబర్ 51ను సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిక్షమయ్య, మల్లయ్య, సైదులు, నగేష్, రాములు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

నార్కట్ పల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వేతనాలకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఎంపీడీవో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో అర్ధ ఆకలితో కార్మికులు పనిచేస్తున్నారని నెల నెలకు వేతనాలు రాకుండా పెండింగ్లో వేతనాలు ఉండడం వల్ల ఇల్లు గడవని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని



కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరివీడి ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, మండల అధ్యక్షుడు మంద ఎల్లయ్య, మండల నాయకుడు మంద శంకరయ్య, గోసుల వెంకటేష్,శేపూరి యాదయ్య, మంద ఎల్లమ్మ, లింగాల నర్సమ్మ పురం యాదయ్య, ఏపూరి ఎల్లమ్మ, కొత్తూరు శంకరమ్మ, కోసుల పద్మ, లింగాల యశోద, జిల్లా పవిత్ర, కందుకూరు పద్మ పాల్గొన్నారు.

ఐపీడీఎస్ ఆధ్వర్యంలో బాలింతలకు అవగాహనా ర్యాలీ



నవతెలంగాణ-హుజూర్ నగర్

ఈ నెల8 నుండి 22 వరకు నిర్వహిస్తున్న పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొదటి రోజు హుజూర్నగర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో హుజూర్నగర్ సెక్టార్ పట్టణ అంగన్వాడీ కేంద్రం 5 టీచర్ ఆకుల రజిని ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీ సమావేశంలో సూపర్వైజర్ సోమమ్మ పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రాజేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గర్భిణీ స్త్రీలకు తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రాధాన్యతను వివరించినారు ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పాలు గుడ్లు క్రమం తప్పకుండా తీసుకొని రోజువారి ఆహారంలో అధికంగా ఆకుకూరలు, తీసుకొని ఆరోగ్యవంతమైన శిశువుని రేపటి సమాజానికి అందించాలని. బరువు తక్కువ ఉన్న పిల్లలను కేంద్రంలో గుర్తించి బాలామృతం ప్లస్, ఇస్తున్నామని , దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రం 4 టీచర్ శాంతారాజ్యం ఆశా వర్కర్ సుజాత గర్భిణీ బాలింతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లో 12 రకాల వస్తువులు ఇవ్వాలి

- పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక



నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రాష్ట్రంలో రేషన్ దుకాణాలలో రేషన్ బియ్యంతో పాటు 12 రకాల వస్తువులను ప్రజలకు ప్రభుత్వం ఇవ్వాలని పీఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రేషన్ షాపుల్లో సన్న బియ్యంతో పాటు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చినట్టు 12 రకాల వస్తువులు ఇవ్వాలని కోరుతూ పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో సూర్యాపేట ఎమ్మార్వోకి వినతి అందజేసి మాట్లాడారు. 2014 ముందు వరకు రేషన్ షాపుల్లో బియ్యంతో పాటు ఉప్పు, పప్పు, చింతపండు, కిరోసిన్, మంచి నూనె తదితర 12 రకాల వస్తువులు ఇచ్చే వారని దీనితో పేదవారు ఆనందంగా ఉండేవారిని అన్నారు. ప్రస్తుతం పేదలకు సన్న బియ్యం ఇవ్వడం హర్షించదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సంతోషిమాత, సహాయ కార్యదర్శి జయమ్మ, పి ఓ డబ్ల్యు నాయకులు కల్పన, ఐతరాజు పద్మ తదితరులు పాల్గొన్నారు.

రోజు రోజుకు తగ్గుతున్న ధాన్యం ధరలు

- పద్మ వెరైటికి ధర రూ.2 వేలే
- పెరిగిన పెట్టుబడులు గిట్టుబాటు గాని వ్యవసాయం



నవతెలంగాణ-మునగాల

రోజు రోజుకు ధాన్యం ధరలు దారుణంగా తగ్గటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి కోతలు ప్రారంభదశలో క్వింటాల్‌కు రూ.23 నుంచి 24 వందల వరకు ధర పలికింది. ప్రస్తుతం ఎక్కడ కూడా ఆ ధరలు కనిపించటం లేదంటున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు అయిన కాడికి అమ్ముకోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. గత వారం పది రోజులుగా ముమ్మరంగా వరి కోతలు కోస్తున్నారు. ప్రస్తుతం క్వింటాల్ ధాన్యానికి 2 వేల ధర కూడా రావటం లేదని రైతులు మొత్తుకుంటున్నారు. గత వారం రోజులుగా వ్యాపారులు పద్మ రకం ధాన్యానికి ధరలు బాగా తగ్గిస్తున్నారని తెలుపుతున్నారు. పంట దిగుబడి బాగా వస్తుందనే నమ్మకంతో రైతులు ఈ యాసంగిలో పద్మ వెరైటీనే అధికంగా సాగు చేశారు. సరాసరి ఎకరాని 25 లేక 26 క్వింటాలు ఇంకా ఆపైనే దిగుబడులు వచ్చాయి. పంట పండినా క్వింటాల్‌కు రెండు నుంచి మూడు వందల రూపాయలు ధరలు తగ్గాయి. దీంతో తగ్గిన ధరల కారణంగా ఎకరానికి 7నుంచి 8వేల వరకు రాబడి పోయిందంటున్నారు. మరో వైపు రైతులను అకాల వర్షాలు వెంటాడుతున్నాయి. దీంతో రైతులు పంటలను అమ్ముకునేందుకు సిద్ధ పడుతున్నారు. రైతాంగం మొత్తం ప్రయివేటు వ్యాపారులు. రైస్ మిల్లర్లనే ఆశ్రయించవల్సి వస్తుంది. రైతుల అవసరాలు వారి ఇబ్బందులను ఆసరాగా చేసుకొ ని మిల్లర్లు సిండికేట్ అయి ఇష్టా ను సారంగా ధరలు తగ్గిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా ధరలు తగ్గటం వలన రైతులు తీవ్రంగా నష్టపోయో అవకాశం వుంది.

పెరిగిన పెట్టుబడి వ్యయం..

ఏటేటా పంటలకు పెట్టుబడులు బాగా పెరిగిపోతున్నాయి.వ్యవసాయం భారంగా మారింది.పంట చే తి కొచ్చే వరకు రైతులు ఎన్నో ఇ ప్పలు పడుతున్నారు. పెట్టుబడుల కోసం అప్పులు చేస్తున్నారు.వ రి సాగు చేయాలంటే మంచి నా ణ్యమైన విత్తనాలను కోనుగోలు చేయాలి. యిందుకోసం ఎకరాకు 10కిలోల విత్తన బ్యాగు 11 వందలు అవుతుంది. నారు మడి సస్యరక్షణకు వెయ్యి నుంచి 15 వంద ఖర్చులు అవుతాయి. ఎకరాన్ని దమ్ము చేసే వరకు ఆరు సార్లు ట్రాక్టర్ దుక్కి దున్నాలి. ఇందుకు 6వేల వరకు కిరాయిలు అయితాయి. గొర్రు తొలకానికి మరో వెయ్యి. డిఎపి రెండు బస్తాలకు 2700వందలు. వరాలు చెక్కి నందుకు నారును పొలంలో పంచినందుకు లేబరుకు 15వందల నుంచి రెండువేలు. నాటు కూలీల కు గుండు గుత్తాగా ఎకరానికి 4వేలు. యూరియా వెయ్యి రూపాయలలోపు. కలుపు మందుతో పాటు అటు తరువాత కల్పు తీసే కూలీలకు అయ్యో ఖర్చు 2వేల నుంచి 2500 వరకు అవుతుంది. పంటల సస్యరక్షణ చ ర్యల కోసం ఒకటి నుంచి మూడు లేదా నాలుగు సార్లకు ఐదు వేల నుంచి 6వేల వరకు అవుతాయి. నూర్పిడి యంత్రం కోత మిషన్ కు గంటకు 3వేల కిరాయి. ఒక ఎకరం పొలం కోయాలంటే మెరక పొలాని 3500వేలు. బాడవ పొలం అయితే 4500వేలు కిరాయిలు అవుతాయి. ధాన్యం ఇంటికి తోలేందుకు ట్రాక్టర్ కిరాయిలు ట్రిప్పుకు 5 వందల వరకు ఖర్చు వస్తుంది. ఇంకా పొలంలో అవసరాన్ని బట్టి జింక్, పోటాష్ ఎరువులను విని యోగించేదానికి కూడా ఖర్చులు అవుతాయి. మొత్తంగా ఎకరం పొలం సాగు చేయాలంటే 25 వేల నుంచి 30వేల వరకు ఖర్చులు అ వుతున్నాయి. వ్యవసాయం కోసం రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెడుతున్నారు. ధరలు రాని కారణంగా రైతుకు బ్యాంకు రుణాలు ప్రయివేటు అప్పులు తీర్చలేని పరిస్థితులు దాపురించాయి. సరైన ధరలు రాకపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. పంటలకు కనీస మద్దతు ధరలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

పద్మ రకం ధాన్యానికి ధరలు లేవు: దేవరం వెంకటరెడ్డి (రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు)



ఈ యాసంగిలో పద్మ రకం వరి ధాన్యానికి ధరలు లేకుండా పోయాయని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి తెలిపారు. గత వారం రోజులు ధరలు పడిపోయాయన్నారు. మిల్లర్లు సిండికెట్ అయి ఏదో ఒక రకమైన కొర్రీలు పెట్టి ధరలు తగ్గిస్తున్నారని ఆరోపించారు. క్వింటాల్‌కు రూ.2వందల వరకు ధరలు తగ్గటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. రైతులకు సరైన ధరలు అందించే విధంగా ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

నవతెలంగాణ-కోదాడ టౌన్

కోదాడ ప్రాంతీయ వైద్యశాలను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్‌తో కలిసి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులపై కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష ఏర్పాటు చేశారు. అనంతరం ఆస్పత్రి పలు వార్డులను సందర్శించి రోగులను వైద్య సేవలు ఎలా జరుగుతున్నాయని తెలుసుకున్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారు, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఈ సందర్భంగా అన్ని వార్డులను కలియ తిరిగి అక్కడ పేషెంట్లకు అందుతున్న వైద్యం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యశాల పరిసరాలను, 100 పడకల వైద్యశాల నిర్మాణం చేసే స్థలాన్ని పరిశీలించారు. వారి వెంట ఆర్డిఓ సూర్యనారాయణ, ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ దశరథ నాయక్ పలువురు డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

25 నుంచి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు

- జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ పిలుపు



నవ తెలంగాణ-సూర్యాపేట

ఈనెల 25, 26, 27 తేదీలలో ఖమ్మంలో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నిక చేసిన 600 మంది విద్యార్థి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. గత రెండేళ్లుగా ఎస్ఎఫ్ఐ చేసిన పోరాటాలను ఉద్యమాలను సమీక్ష చేసుకొని, భవిష్యత్తు కార్యచరణను ఈ మహాసభలలో రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తున్నాయని మండిపడ్డారు. విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. రానున్న కాలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటాలల్లో లక్షలాది మంది విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్, తన్వేష్, జశ్వంత్ దీపక్, శివ, రీనా, మమత సౌజన్య యామిని తదితరులు పాల్గొన్నారు.

'నవోదయ ప్రయివేటు పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి'

నవతెలంగాణ-హుజూర్ నగర్



పట్టణంలో విద్యాశాఖ నిబంధనలు పాటించకుండా నడపబడుతున్న నవోదయ ప్రాథమికోన్నత ప్రయివేట్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత సోమగాని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంఈఓ సైదా నాయక్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ఏ మాత్రం వెలుతురు రాని అగ్గిపెట్టెలు మరియు పిట్టగూళ్ల మాదిరిగా ఉన్న ఇరుకుల రేకుల షెడ్లలో బాల బాలికలకు ప్రాథమిక తరగతులను నిర్వహిస్తున్నారని, చిన్నపిల్లల శారీరక మానసిక అభివృద్ధికి దోహదపడే ఆటలాడుకోవడానికి గ్రౌండ్ లేదనీ, సరైన యూరినల్స్ లేవని పేర్కొన్నారు. ఈ నవోదయ ప్రయివేట్ పాఠశాలకు వచ్చే విద్యా సంవత్సరం వరకు అనగా 2025-26 వరకు మాత్రమే ప్రభుత్వ గుర్తింపు ఉన్నప్పటికీ తక్షణమే సంబంధిత అధికారులు ఇన్స్ పెక్షన్ చేసి స్కూలు గుర్తింపు రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో జిల్లా విద్యాశాఖ అధికారిని, రీజినల్ జాయింట్ డైరెక్టర్ ని, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ గారిని మరియు బాలల హక్కుల కమిషన్ చైర్మన్ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా కళాకారుడు బాదే నరసయ్య,వినియోగదారుల సంఘాల హుజూర్నగర్ డివిజన్ సెక్రెటరీ పందిరి ఎల్లారెడ్డి, లింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సూర్యాపేట

భారత రాష్ట్ర సమితి పార్టీ ఏర్పడి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 27న వరంగల్లో నిర్వహించే భారీ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని రాజ్యసభ మాజీ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో వరంగల్ సభ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. లక్షలాదిమందితో నిర్వహించనున్న ఈ సభలో పార్టీ అధినేత కెసిఆర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్యచరణకు దిశ నిర్దేశం చేస్తారని తెలిపారు. ప్రతి గ్రామము నుంచి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యమై సభలో పాల్గొనేలా నాయకులు కృషి చేయాలన్నారు. ప్రజలంతా మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని బలమైన ఆకాంక్షతో ఉన్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా 26 వేల మందిని తరలించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఉప్పల ఆనంద్, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మాజీ జెడ్పిటిసి జిడి బిక్షం, నాయకులు ఉప్పల సైదులు, నవీన్ పాల్గొన్నారు.

పరశురామ పురస్కారానికి ముత్యంరాజు గురుస్వామి ఎంపిక

నవతెలంగాణ-సూర్యాపేట



కేరళ రాష్ట్రానికి చెందిన శ్రీ మలయాళ భగవతి పీఠం, పరశురామ వంశానికి చెందిన ఎస్ఎస్-ఎస్ డివోషనల్ గ్రూప్, బ్రహ్మశ్రీ శివ నరసింహన్ తంత్రి శబరిమలలో అందజేయనున్న పరుశరామ్ పురస్కారానికి జిల్లాకు చెందిన అయ్యప్ప స్వామి సీనియర్ గురుస్వామి రంగు ముత్యం రాజు గురుస్వామి ఎంపికయ్యారు. శ్రీ పరశురామ నిర్మితమైన శబరిమల శ్రీధర్మ శాస్తా వారి సన్నిధిలో శ్రీ అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రం పుట్టిన రోజు అరట్టు ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 10 వ తేదిన సిల్వర్ జూబ్లీ సంవత్సరంలో నిస్వార్థమైన అయ్యప్ప భక్తులకి,సేవకులకి శ్రీ పరశురామ పురస్కారం అవార్డు ఇచ్చి సత్కరించనున్నారు. ఈ క్రమంలో జిల్లా నుండి ఎంపికైన ముత్యంరాజు గురుస్వామి 10వ తేదీన శబరిమల కన్నెముల గణపతి వద్ద ఆంజనేయు ఆడిటరియంలో ఈ పురస్కరం అందుకొనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షులు పి ఎస్ పార్థసారధి, శబరిమల మేల్ శాంతులతో పాటు పలువురు ముఖ్యఅతిథిగా విచ్చేసి పురస్కారం ప్రదానం చేయనున్నారని ఆయన పేర్కొన్నారు.ముత్యంరాజు గురుస్వామి కీ అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు అయ్యప్ప స్వామి భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తనని ఎంపిక చేసిన ఎస్ఎస్ఎస్ డివోషనల్ గ్రూప్ బ్రహ్మశ్రీ శివ నరసింహన్ తంత్రికీ కృతజ్ఞతలు తెలిపారు.

జాల రాములు మృతి పార్టీకి తీరనిలోటు

నవ తెలంగాణ-కోదాడ టౌన్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కామ్రేడ్ జాల రాములు మరణం పార్టీకి తీరని లోటుగా భావిస్తూ వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మిట్టగణుపుల ముత్యాలు అన్నారు కోదాడ మండలం ద్వారకుంట గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన జాల రాములు మృతదేహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించి మాట్లాడారు. తన చిన్నతనం నుండే విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తూ వామపక్ష భావాలకు ఆకర్షితులైనారన్నారు. కమ్యూనిస్టు పార్టీ ముందుకు తీసుకెళ్ళేందుకు పార్టీ కార్యకర్తలను పార్టీ క్యాడర్ను భుజాన వేసుకొని ఎర్రజెండాను ముందుకు నడిపేవారు అని, తన కుటుంబ సభ్యులు నేటికీ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) పార్టీలోనే కొనసాగుతూ పార్టీకి అండదండలిస్తూ ఆ గ్రామంలో పనిచేస్తున్నరని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వి నారాయణ, కోదాడ మండల కార్యదర్శి అలసగాని బ్రహ్మయ్య, ద్వారకుంట పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి వేమ నారాయణ, జొన్నలగడ్డ కృష్ణ, వెంకటయ్య, నాగరాజు, నరేష్, శ్రీను, గోవిందు పాల్గొన్నారు.

పిల్లలమర్రిలో ఘనంగా మాసకల్యాణం

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామివారి దేవస్థానంలో మంగళవారం ఏకాదశి సందర్భంగా శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి మాస కల్యాణం వైభవంగా నిర్వహించారు. అర్చకులు ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలు అలంకరించి తదుపరి కల్యాణ మహోత్సవం జరిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు మాట్లాడారు. దేవాలయ అభివృద్ధిలో భక్తులు భాగస్వామ్యం కావాలని ప్రాచీన ఆలయాలకు పిల్లలమర్రి ప్రసిద్ధి గాంచిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ గుకంటి రాజబాబు, భక్తులు అంకం భిక్షం మల్లీశ్వరి, గవ్వ అహల్య, మెరెడ్డి సువర్ణ, దేవరశెట్టి పద్మ, చుక్కమ్మ యాదమ్మ, మాధవరెడ్డి పాల్గొన్నారు.

నామవరంలో మంచినీటి ఎద్దడి

నవతెలంగాణ-మోతె



మండల పరిధిలోని నామవరం గ్రామంలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. ఎండాకాలంలో సూదిరెడ్డి వారి వీధిలో పది రోజుల నుండి నీరు రావటం లేదని ప్రజలు మొత్తుకుంటున్నారు. జలము లేదని కాదు ఆ బోర్‌లో నీళ్ల ఉన్నా ఎవరూ పట్టించుకోవడంలేదని ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ప్రజా ప్రతినిధులు లేరు గ్రామ కార్యదర్శి పెడచెవిన పెడుతున్నారని చెప్తున్నారు. ఆ గ్రామానికి చెందిన వృద్ధురాలు బైరు లచ్చమ్మ నాలా తిప్పితే నీళ్ల రాకపోవటంతో ఆవేదన వ్యక్తం చేశారు. బోరు మోటర్ బాగు చేయించి దాహం తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

భగవద్గీత పఠనంలో స్వప్నకు గోల్డ్ మెడల్

నవ తెలంగాణ-కోదాడ టౌన్



కోదాడ పట్టణానికి చెందిన కనమర్లపూడి స్వప్న భగవద్గీత పారాయణ పరీక్షలో గోల్డ్ మెడల్ సాధించింది. ప్రతి ఏటా మైసూరులోని శ్రీ గణపతి సచ్చిదానంద అవధూత దత్త పీఠం ఆధ్వర్యంలో నిర్వహించే భగవద్గీత పారాయణ పరీక్షలో మొదటి ప్రయత్నంలోనే 18 అధ్యాయాలు 700 శ్లోకాలను నిర్విరామంగా పారాయణం చేసి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతాకం గెలుచుకుంది. కాగా నేడు హైదరాబాద్ లోని దిండిగల్ లో గల దత్త ఆశ్రమంలో శ్రీ సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ తో పాటు సర్టిఫికెట్ ను అందుకున్నారు.

11న కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు

నవతెలంగాణ-కోదాడ టౌన్

ఈనెల 11న కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు తెలిపారు. ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ,జాయింట్ సెక్రటరీ, లైబ్రరీ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్, లేడీ రిప్రజెంటివ్ తో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పదవులకు 2025 నుంచి 2026 సంవత్సరానికి గాను నూతన కమిటీని ఎన్నుకునేందుకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని ఇప్పటికే అభ్యర్థులు నామినేషన్లు వేశారని నామినేషన్ల ఉపసంహరణ నేటితో ముగుస్తుందని అనంతరం తుది జాబితా ప్రకటించి ఈనెల 11న ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు, సహాయ ఎన్నికల అధికారులు మంద వెంకటేశ్వర్లు, మాధవరపు రామకృష్ణాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జ్యోతిర్మయి రాణికి డాక్టరేట్ ప్రదానం



నవతెలంగాణ-కోదాడ టౌన్

కోదాడ పట్టణ పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన కవ్వంపల్లి జ్యోతిర్మయి రాణికి ఉస్మానియా విశ్వవిద్యాలయం గణితశాస్త్రంలో డాక్టరేట్ ప్రధానం చేసింది. ' సర్టెన్ ఫిక్స్ అండ్ కపుల్డ్ ఫిక్స్ పాయింట్ థీరమ్స్ ఇన్ వేరియస్ టైప్స్ ఆఫ్ మెట్రిక్ స్పేసెస్ విత్ అప్లికేషన్స్' అనే అంశంపై ప్రొఫెసర్ వి. నాగరాజు పర్యవేక్షణలో థీసిస్ సమర్పించినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసినట్లు ప్రెస్ నోట్ రిలీజ్ చేసింది. డాక్టర్ కవ్వంపల్లి జ్యోతిర్మయి రాణి ప్రస్తుతం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టరేట్ సాధించడం పట్ల కోదాడ పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ఆమెను అభినందించారు.

ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి



- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

నవతెలంగాణ-మునగాల

ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మునగాల పిఎసిఎస్ ఆధ్వర్యంలో బరాఖత్ గూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంటర్ నిర్వాహకులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో వుండాలని సూచించారు. ఎప్పటికప్పుడు ధాన్యం కాంటాలు వేయాలని ఆదేశించారు. రోజువారీగా ఎంత ధాన్యం సేకరిస్తున్నారో తప్పకుండా రిజిస్టర్లో నమోదు చే యాలన్నారు. కొలత యంత్రాలు, గని బ్యాగులు,ప్యాడి క్లీనర్స్ లను పరిశీలించారు. జాప్యం లేకుండా కొనుగోలును వేగంగా చేపట్టాలని కేంద్ర నిర్వాహలకు సూచించారు. కోదాడ డివిజన్లో 68 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రస్తుత సీజన్లో ఇప్పటికి 286 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దొడ్డురకం కొనుగోలు కేంద్రాలు 212 సన్నధాన్యం కొనుగోలు కేంద్రాలు 74 ఏర్పాటు చేసిన ట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఐకెపి ద్వారా 137 పిఎసిఎస్ వారి ద్వారా 127 మెప్మా 12 ఎఫ్‌పిఓ 10 మొత్తం 286 కొనుగోలు కేం ద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద సంబంధిత అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. ట్రైప్ చేసిన మిల్లుల వారిగా ధాన్యాన్ని దిగుమతి చేయాలని రైస్ మిల్లర్లు ధాన్యాన్ని వెంట వెంటనే అన్లోడ్ చేసుకునే విధంగా క్షేత్రస్థాయి పౌ ర సరఫరాల అధికారులు పరిశీ లించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా నీళ్లు గని బ్యాగులు అందుబాటులో ఉండే లా ముందస్తు చర్యలు తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్ట ర్ వెంట కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ,తాహసీల్దార్లు వలిగొండ ఆంజనేయులు,ఆర్ఐ నారపరా జు రామారావు,మునగాల సింగి ల్ విండో చైర్మెన్ కందిబండ సత్య నారాయణ,సింగిల్ విండో డైరెక్టర్ దేవరం వెంకటరెడ్డి, ఎంఎఓ రాజు, సంఘ సిఇఓ రాజుల బసవయ్య పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మార్కెట్ చైర్మెన్ కొప్పుల వేణారెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి రైతు కూడా పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం అనుమతి ఇచ్చిన కొనుగోలు కేంద్రాలకే విక్రయించాలని మార్కెట్ చైర్మెన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక 11వ వార్డులో పిఏసియస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐకెపి లను ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, కాంటాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు కొరత లేకుండా చూడాలని సెంటర్ నిర్వాహకులకు ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్నారు. గ్రేడ్-ఏ ధాన్యానికి రూ. 2320, సాధారణ రకం ధాన్యానికి రూ. 2300 మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, 11 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్గురి వెంకటేశం గౌడ్, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల బిక్షం రెడ్డి, నంద్యాల ప్రతాప్ రెడ్డి, తంగేళ్ళ రవికాంత్ రెడ్డి, కొప్పుల రాంరెడ్డి, గుర్రం వెంకట్ రెడ్డి, ఎల్గురి వీరయ్య గౌడ్, యాలగబోయిన మధు యాదవ్, జంగిలి సైదులు, ఏండ్ల ఉపేందర్,మేకలబోయిన శేఖర్,మందాడి రాంరెడ్డి, నారాయణ వీరారెడ్డి, గోపిరెడ్డి దామోదర్ రెడ్డి, గోపిరెడ్డి ఉపేందర్ రెడ్డి, మాలి నాగార్జున రెడ్డి, అగ్రికల్చర్ అధికారులు, ఏఓ పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని జెరిపోతుల గూడెం గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ అవకాశాన్ని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు అనంతరం సీఎం చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ధ్రువకుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు మండల ప్రధాన కార్యదర్శి హనుమంతరావు మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి మాజీ సర్పంచి వట్టికూటి చంద్రకళ నాగయ్య బేతవోల్ పీఏసీఎస్ చైర్మన్ బజ్జూరి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ మండల నాయకులు వనపర్తి రామారావు ముసుగుల వీరారెడ్డి ఎడవెల్లి పుల్లారావు ఎస్ కే సొందు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ఎస్సై

నవతెలంగాణ-సూర్యాపేట



వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, త్రిబుల్ రైడింగ్ వాహనం నడుపుతూ సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని దీనివల్ల చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని ట్రాఫిక్ ఎస్సై సాయిరాం అన్నారు. మంగళవారం స్థానిక ఈనాడు ఆఫీస్ జంక్షన్ దగ్గర వాహనదారులకు నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్నందున ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనదారులు నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. జాతీయ రహదారిపై రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున రాంగ్ రూట్ ప్రయాణలు అసలు చేయవద్దని వాహన చోదకులకు సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
బుధవారం | ఏప్రిల్ 09, 2025 | www.navatelangana.com

నిరుపేద ఇంట్లో భోజనం చేసిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-బొమ్మలరామారం



ప్రభుత్వం పంపిణీ చేసిన సన్నబియ్యం భోజనం ఎంతో సంతృప్తినిచ్చిందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన లబ్దిదారుడు కోరబోయిన అంజమ్మ యాదగిరి దంపతుల ఇంట్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య భోజనం చేశారు.ఎంతో ఆనందంగా సన్న బియ్యంతో వండిన భోజనం వారు వడ్డించడం, అదే సమయంలో వారి కండ్లలోని ఆనందం చూస్తుంటే జీవితం ధన్యమైందన్నారు.ఎమ్మెల్యే మాట్లా డుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రతి నిరుపేద ఇంట్లో సన్నబియ్యం భోజనం ఉండాలనే లక్ష్యంతోనే పథకాన్ని ప్రవేశ పెట్టినట్టు తెలిపారు. కోరబోయిన అంజమ్మ యాదగిరి దంపతులు తమకు ఇండ్లు లేదని ఎమ్మెల్యేకు విన్నవించగా వెంటనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు

నవతెలంగాణ-భువనగిరి



కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని పేదల మీద భారం మోపే పద్ధతిని మానుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో విలేకర్లతో సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులతో కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్‌పై రూ. 50 పెంచడం దుర్మార్గమైన చర్య అన్నారు. పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకొని పేదలపై భారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

రైతు కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన రైతు కొండే యాదగిరి (70) అనారోగ్యంతో మృతిచెందగా, ఆయన కుటుంబానికి చందుపట్ల బ్యాంకు తరపున రూ.30 వేల ఆర్థికసాయాన్ని ఆ బ్యాంకు చైర్మెన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తోటకూరి శంకరయ్య, చింతల వెంకట్‌రెడ్డి, నల్లలక్ష్మీ, సిబ్బంది సీఈఓ నల్లమాసు రాములు, గుర్రం నాగరాజు, గాదేరాజు సత్తయ్య, సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

పాక రామచంద్రు కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

నవతెలంగాణ-వలిగొండ

వలిగొండ మండలం టేకులసోమారం గ్రామానికి చెందిన యువరైతు పాక రామచంద్రు కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఆ సంఘం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 18 మంగళవారం అర్ధరాత్రి టేకులసోమారం గ్రామానికి చెందిన పాక



రామచంద్రు గొర్రెల మందపై వీధికుక్కలు దాడి చేసి 23 గొర్రెలు చంపివేశాయన్నారు.మరికొన్ని గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయని, రూ.2.50 లక్షల ఆర్థిక నష్టం వాటిల్లింద న్నారు.ఏప్రిల్ 3 గురువారం సాయంత్రం అకాలవర్షంతో పాటు పిడుగుపాటు వల్ల రూ.లక్ష విలువ గల పాడిగేదె చనిపోయిందన్నారు.20 రోజుల వ్యవధిలోనే రెండు సంఘటనలు జరగడంతో బాధిత కుటుంబం మానసికంగా,ఆర్థికంగా చితికిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.చనిపోయిన జీవాలను గ్రామ పంచాయతీ,పశుసంవర్ధకశాఖ అధికారులు రికార్డుల్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు.కలెక్టర్ తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించి చనిపోయిన ఒక్కో గొర్రెకు రూ.10వేల నష్టపరిహారం ఇచ్చి గొర్రెల కాపరులను ఆదుకోవాలని కోరారు.స్థానిక సంస్థల ప్రత్యేక అధికారులు వీధి కుక్కల నియంత్రణ చర్యలు వెంటనే చేపట్టి జీవాలు,పశువులను కాపాడుటకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరులకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండె శ్రీశైలం,మండల గౌరవ అధ్యక్షుడు చేగూరి నర్సింహ,మాజీ సర్పంచ్ సల్ల అయిలయ్య,మండలకమిటీ సభ్యులు దయ్యాలసత్తయ్య,మంటిపెల్లి వీరయ్య,దోమల సత్తయ్య,ఎర్రగోని జంగయ్య పాల్గొన్నారు.

నేపూరి ధర్మేందర్‌రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి

నవతెలంగాణ-భువనగిరి

తుంగతుర్తి నియోజకవర్గంలోని మోత్కూరు మండల పరిధిలోని దాచారం గ్రామంలో బీఆర్ఎస్ యువ నాయకులు నేపూరి ధర్మేందర్‌రెడ్డి మాతృమూర్తి నేపూరి పిచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.కాగా మంగళవారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుతో కలిసి పైళ్ళ శేఖర్‌రెడ్డి ఆమె చిత్రపటానికి పూల



మాలలేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి క్యామ మల్లేశం, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత,మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం 3వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరి

ఈ నెల 15వ తేదీన మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం జిల్లాకేంద్రంలో ఆ సంఘం జిల్లా 3వ మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ మీసేవ లో థంబ్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, భవన నిర్మాణ మండల అధ్యక్షులు తోటకూరి రమేష్, శశి కుమార్, భాస్కర్, మల్లేష్ పాల్గొన్నారు.

ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అడ్డగూడూరు

రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. అడ్డగూడూరు మండలపరిధిలో లక్ష్మీదేవి కాలువ, ధర్మారం, మానాయి కుంట గ్రామంలో ఐకేపీ, పీఏసీఎస్‌ల ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొను గోలుకేంద్రాలను ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, ఏవో



పాండురంగాచారి, ఏఈవో నవనీత, ఏపీఎం వెంకటేశ్వర్లు, సీసీలు యాదయ్య, ప్రసాద్,అడ్డగూడూర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజీ, సింగిల్ విండో వైస్‌చైర్మెన్ చెడే చంద్రయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మగాని లక్ష్మయ్య, జై బాబు జై భీమ్ జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ గంగరాజు, రవీందర్, కన్నెబోయిన లింగమల్లు, బాలెంల విద్యాసాగర్, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు అల్లె కల్పన, మహిళా అధ్యక్షురాలు కత్తుల మంగ పాల్గొన్నారు.

హనుమాన్ శోభాయాత్ర కరపత్రం విడుదల

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో నిర్వహించు వీరహనుమాన్ శోభాయాత్ర కరపత్రాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి మంగళవారం ఆయన నివాసం వద్ద విడుదల చేశారు.కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. హనుమాన్ శోభాయాత్ర ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో భానుప్రసాద్, బాలరాజు, ప్రశాంత్, టింకు, బాబులు తదితరులు పాల్గొన్నారు.



తగ్గుతున్న బియ్యం ధరలు

- ఆనందపడుతున్న ప్రజలు
- సన్న బియ్యంపంపిణీ అక్రమ తరలింపునకు అడ్డుకట్ట



నవతెలంగాణ-భువనగిరి

మార్కెట్‌లో బియ్యం ధరలు తగ్గుముఖం పట్టాయి. దీంతో ప్రజలు ఆనంద పడుతున్నారు.ప్రభుత్వంనిరుపేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడంతో మార్కెట్‌లో బియ్యం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. బియ్యము అక్రమంగా తరలించడం అడ్డుకట్టయ్యింది.

రూ. 70 కిలోధర రూ. 50కి పడిపోయింది.

జనవరి నుండి మార్కెట్‌లో పాత బియ్యం రూ. 70 వరకు ధర పలికింది.ప్రస్తుతం ఆ పాత బియ్యం ధర రూ. 50కి పడిపోయింది.నాణ్యమైన పాత బియ్యం క్వింటాల్‌కు రూ.7000 నుండి రూ.5500 వరకు ఉండగా నేడు ఆ ధరలు క్వింటాల్‌కు రూ.5వేలకు పడిపోవడంతో వ్యాపారులు ఇబ్బందులు పడుతుండగా ప్రజలు మాత్రం సంతోషాన్ని వ్యక్తం పరుస్తున్నారు. జిల్లాలో 515 రేషన్ దుకాణాల్లో 2 లక్షలా 17 వేల మంది రేషన్ కార్డు లబ్దిదారులకు ఈ సన్నబియ్యం అందుతున్నాయి. గతంలో ఎన్ని లేనివిధంగా రేషన్ షాప్‌ల వద్ద ప్రజలు గుమ్మిగుడుతున్నారు.

బ్లాక్ మార్కెట్ తగ్గుముఖం

అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట

రేషన్ దుకాణాల ద్వారా ఇచ్చే దొడ్డు బియ్యం లబ్దిదారులు అందులో 50 శాతం మంది తీసుకొని తిరిగి అమ్ముకునేవారు.ఆ దొడ్డు బియ్యాన్ని రూ. 10 నుండి రూ. 12 కొనుగోలు చేయడానికి రేషన్ షాపులు ప్రతినెల ఒకటి నుండి 15వ తారీకు వరకు తీస్తుండగా అక్రమ బియ్యం తరలింపుదారులు 10 నుంచి 20వ తారీకు వరకు వారు ప్రతి ఇంటికి తిరిగి దొడ్డు బియ్యం కొంటామని బస్తా సంచులు పట్టుకొని తిరిగేవారు .దొడ్డు బియ్యం కావడం అందులో నాణ్యత లేకపోవడంతో పలువురు అమ్ముకునేవారు.ప్రస్తుతం ప్రజలు నమ్మకపోవడంతో వారు రావడం లేదు వాళ్ళ అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేసినట్టు అయ్యింది.దొడ్డు బియ్యం అక్రమ తరలించి ఎక్కువగా కోళ్ల ఫారాలకు సంబంధించిన దాణా తయారు చేసేవారు.యాదాద్రి భువనగిరి జిల్లా నుండి పెద్దఎత్తున ఈ అక్రమ ధాన్యం తరలిపోయేది. ప్రస్తుతం ఒక్కసారిగా అక్రమ ధాన్యం నిలిచిపోయింది.సన్నబియ్యం రావడం, ఆ బియ్యం నాణ్యతగా ఉండడం ఒక కారణం. ఇటీవల జరిగిన సీతారాముల కల్యాణానికి ఒడి బియ్యం మొత్తం సన్నబియ్యం రావడం జరిగిందని పలువురు నిర్వాహకులు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి ఎమ్మెల్యేల వరకు ఆ సన్నబియ్యాన్ని పేదవారి ఇంట్లో తిని వారిలో చైతన్యం నింపడానికి ప్రయత్నిస్తున్నారు. దీంతో ముఖ్యమంత్రి స్థాయి నాయకులే రేషన్‌షాప్‌లో సన్నబియ్యం తిన్నారని, అవి నాణ్యతగా ఉన్నాయని చర్చించుకుంటున్నారు.దొడ్డు బియ్యాన్ని అక్రమంగా పాలిష్ చేసే రైస్ మిల్లర్లు గొంతులో వెలక్కాయ పడ్డట్టు అయ్యింది.

తూకం తక్కువగా ఉండకుండా చూడాలి

రేషన్‌షాప్‌ల ద్వారా ఇచ్చే సన్నబియ్యం తూకం తక్కువగా ఉండకుండా చూడాలని లబ్దిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పలువురు రేషన్ షాప్‌లో వాళ్లు తక్కువగా తూకం వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య

నవతెలంగాణ-రామన్నపేట



నిత్యం ధరలు పెంచుతూ పేదలపై బీజేపీ ప్రభుత్వం పెనుభారాలు మోపుతుందని, వెంటనే తగ్గించాలని సీపీఐ (ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. కేంద్రం పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సుభాష్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం పేదల వాడుకునే గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెంచుతూ సామాన్యుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని వారు విమర్శించారు. ఎన్నికలు రాగానే ధరలు తగ్గించడం, అయిపోగానే పెంచడం బీజేపీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. వెంటనే పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను తగ్గించాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, వడ్డెబోయిన వెంకటేశం, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, నీలా అయిలయ్య, గంటెపాక శివ కుమార్, మునికుంట్ల లెనిన్, కొమ్ము అంజయ్య ఆమనగంటి స్వామి, పుట్టల ఉదయ్ కుమార్, ఆముద ఆంజనేయులు, బూడిద బిక్షం, కన్నెబోయిన రాజాలింగం, మేడి ముకుంద, శ్రీకృష్ణ పాల్గొన్నారు.

కడుపునిండా భోజనం చేస్తున్న నిరుపేదలు



- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

పేద, దళిత అనే తేడా లేకుండా ఉండాలనే కడుపునిండా భోజనం చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు.మంగళవారం భువనగిరి పట్టణంలోని తారక రామ్‌నగర్‌లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ అవేజ్‌చిస్తీ, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి పుష్పలత నివాసంలో సన్నబియ్యం భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెలే మాట్లాడుతూ పేద వారు సంతోషంగా కడుపు నిండా భోజనం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారన్నారు. జిల్లాలో 515 రేషన్ దుకాణాల్లో 2 లక్షల 17 వేల మంది రేషన్ కార్డు లబ్దిదారులకు ఈ సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రేఖ బాబురావు, సివిల్ సప్లై మేనేజర్ శ్రీనివాస్, సివిల్ సప్లై అధికారి వనజాత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా తరగతులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ తరగతులను అగ్రికల్చర్, ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించగా , తెలంగాణ రాష్ట్రం నుంచి 50 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి భువనగిరి మండలానికి చెందిన సిలివేరు ఎల్లయ్య ప్రకృతి వ్యవసాయ మీద బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో మౌంట్ అబూ కార్యక్రమంలో భాగంగా శిక్షణా తరగతులకు హాజరయ్యారు. రాజస్థాన్ రాష్ట్రంలో నాలుగు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయంపై 2012 నుంచి తన సొంత వ్యవసాయ క్షేత్రంలో అవగాహన కలిగి కూరగాయలను పండిస్తూ, రైతు ఉద్యాన కేంద్రం ఆధ్వర్యంలో రైతు బజార్‌లో స్వచ్ఛమైన సేంద్రియ కూరగాయలను అమ్మేవాడు. అంతేకాకుండా స్వయంగా సేంద్రియ వ్యవసాయం ద్వారా వరి పంటను కూరగాయలను పండించి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. కూరగాయలతో పాటుగా పందిరి కూరగాయల సాగును కూడా సాగు చేసి, జిల్లా, రాష్ట్రస్థాయిలో వివిధ అవార్డులను పొందారు. కాగా సిల్వర్ ఎల్లయ్య చేసిన సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భువనగిరి మండలం నుంచి ఎంపిక చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ఒకే ఒక్కరు ఎంపిక అయ్యారు.ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన సర్టిఫికెట్ను సంబంధిత అధికారులు ప్రదానం చేశారు.

సన్నబియ్యం పంపిణీ నిరుపేదల పాలిట వరం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మండల ప్రచార కార్యదర్శి యాస నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలోని రేషన్ దుకాణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాకిటి వెంకట్‌రెడ్డి, పోలబోయిన ఐలయ్య, గుండెబోయిన మల్లయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-రామన్నపేట

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈనెల 27న మండలంలోని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కార్యకర్తలకు, నాయకులకు సూచించారు.రామన్నపేట మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున ఫంక్షన్ హాల్‌లో ఆ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈనెల 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని గ్రామాలలో పార్టీ జెండా ఆవిష్కరణ చేయాలని, వరంగల్‌లో నిర్వహించే 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ రథోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్, గోరిగే నరసింహ, పున్న వెంకటేశం, ఎండి అమేర్, మాజీ సర్పంచులు పిట్టె కృష్ణారెడ్డి, రేఖ యాదయ్య, బందెల యాదయ్య, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, బద్దుల రమేష్, అంతటి రమేష్, మందడి సాగర్ రెడ్డి, అనుబంధసంఘాల మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశం, కోనూరు ముత్తయ్య, జంగిలి నరసింహ, ఆవుల శ్రీధర్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు మెట్టు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



గ్రామీణ పేదల వ్యతిరేక విధానాలపై..

మే 20న నిర్వహిస్తున్న గ్రామీణ హర్తాళ్‌ను జయప్రదం చేయండి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి

నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గ్రామీణ పేదల వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20 న నిర్వహిస్తున్న 'గ్రామీణ హర్తాళ్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 4 లేబర్‌కోడ్స్ అమలు చేయాలనే మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఇప్పటికే కార్మికసంఘాలు అఖిల భారత సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు.సమ్మెకు అనుసంధానం చేస్తూ గ్రామీణ హర్తాళ్‌కు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చిందని తెలియజేశారు.కార్మిక కోడ్స్ అమలైతే గ్రామీణ పేదలు నయా బానిసలుగా దిగజారి పోతారని తెలిపారు.మార్చి 27న కేంద్ర ప్రభుత్వ రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్మెంట్ ఉపాధికి రోజు వేతనాలు నిర్ణయిస్తూ రాష్ట్రాలకు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు.కానీ ఉపాధి హామీ చట్టానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం వేతనాలు నిర్ణయించిందని తెలిపారు.చట్టప్రకారం ఆయా రాష్ట్రాల కనీస వేతనాలు కంటే తక్కువ ఉండకూడదని ఉన్న కేంద్ర ప్రభుత్వం కేరళ రాష్ట్రంలో కనీసవేతనం రోజుకు రూ. 800 ఉండగా, తెలంగాణ రాష్ట్రంలో అనేక వ్యవసాయక పనులకు రూ.400 పైగా కనీస



వేతనం ఉంటుందన్నారు.మట్టిపనులకు రూ.500 రోజు వేతనాలు ఉన్నాయన్నారు.ఉపాధిహామీలో అత్యధికం మట్టి పనులే ఉంటాయని తెలిపారు.దీనికి అనుగుణంగా చూస్తే రాష్ట్రంలో ఉపాధి హామీలో కనీస కూలి రూ.600 ఉండాలన్నారు. ఈసమావేశం రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు గుంటోజీ శ్రీనివాస్‌చారి, కూకుట్ల చొక్కాకుమారి, జిల్లా కమిటీ సభ్యులు బోయయాదయ్య, కొండపురం యాదగిరి, చింతకాయల నర్సింహ, మానే సాలయ్య, కొమ్ము అంజయ్య, బొమ్మకంటిలక్ష్మీనారాయణ, సిలువేరు ఎల్లయ్య, యాటబాలరాజు పాల్గొన్నారు.

'డబుల్'ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

- కలెక్టర్ హనుమంతరావు
- త్వరలోనే పనులు పూర్తి

నవతెలంగాణ -భువనగిరి



భువనగిరి పట్టణం సింగన్నగూడెంలోని డబుల్ బెడ్రూం ఇండ్లను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు, ఆడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇండ్లన్ని అసంపూర్తిగా ఉన్నాయన్నారు.డోర్లు, కిటీకీలు లేవని అద్దాలు పగిలి ఉన్నాయని తెలిపారు.ఇక్కడ 444 ఇండ్లు ఉన్నాయన్నారు.మంత్రితో మాట్లాడి రూ.2.55కోట్లు మంజూరు చేయించామన్నారు. వాటర్ సప్లై, డ్రయినేజీ, కరెంట్ పనులను పూర్తి చేస్తామని చెప్పారు.త్వరలో పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అందజేస్తామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేద వాడికి ఒక్క ఇండ్లు ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి కోసం ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకొచ్చిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు స్థలం ఉండి ఇండ్లు లేని వారికి రుణాలందిస్తుందని పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ భవన్‌ను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయడానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ సభ్యులు తంగెళ్లపల్లి రవికుమార్, మున్సిపల్ మాజీచైర్మెన్ బర్రె జహంగీర్, పోతంశెట్టివెంకటేశ్వర్లు, బెండ శ్రీకాంత్ పాల్గొన్నారు.

మృతి చెందిన కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని ఆరెగూడెం గ్రామంలో ఇటీవల స్వర్గస్తులైన కొల్లూరి నర్సమ్మ మరియు కొల్లూరి నరసింహులు కుటుంబాలకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎల్లాంల సంజీవరెడ్డి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఇరువురి కుటుంబాలకు 50 కేజీల చొప్పున బియ్యం ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పేరబోయినకార్తీక్, ఉపాధ్యక్షులు పేరబోయిన చంద్రయ్య, కార్యదర్శి బోల్ల వెంకటేష్, ఎన్ఎస్‌యూఐ మండల కార్యదర్శి కొల్లూరి హరిబాబు, మాజీ సర్పంచ్ మారబోయిన బాలసిద్దులు, మాజీ వార్డు సభ్యులు బరిగెల నరసింహులు, మారబోయిన శ్రీను,కొల్లూరి ఆంజనేయులు, గాజుల శ్రీనివాస్,పేరబోయిన శ్రీకాంత్, పేరబోయిన మహేష్ ,మారబోయిన భానుచందర్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని, రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో పీఏసీఎస్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.అంతకుముందు ఆయనకు పీఏసీఎస్ డైరెక్టర్ యేమాల ఏలేందర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్ ఘనంగా స్వాగతం పలకడంతో పాటు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ మాసాయిపేట నా సొంత గ్రామం లాంటిది, వ్యవసాయం చేసిన ఏ రైతు కూడా ఇబ్బంది పడకుండా ఉండాలని రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.రైతులు అమ్మిన మూడు రోజుల్లోనే వారి ఖాతాలోకి, డబ్బులు జమ చేసే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.గతంలో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఈ ధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించారని తెలిపారు.మాసాయిపేట గ్రామానికి చెరువులోకి నీరు తీసుకొని రాలేదని ప్రతిపక్షాలు చిల్లర మల్లర రాజకీయాలు చేస్తూ మద్యం మత్తులో సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని ఈ సమంజసం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి నసిరుద్దీన్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, ఇంద్రసేనారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి.యాకూబ్, సుంచు సంజీవ, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార లోపనివారణకు కృషి చేయాలి

- ఎంపీడీవో శ్రీనివాసరావు



నవతెలంగాణ-కేతపల్లి

చిన్నారుల లో పోషకాహార లోప నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో బి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలోపోషణ పక్షం సందర్భంగా మండల కన్వర్జేన్సీ మీటింగ్ ను ఐసిడిఎస్, హెల్త్ డిపార్ట్మెంట్ వారు నిర్వహించారు.ఈ ఈ సందర్భంగా పోషణ పక్షం షెడ్యూల్ వివరించారు .ఏప్రిల్ 8వ తారీకు నుండి 22 తారీకు వరకు అన్ని గ్రామాలలో అన్ని అంగన్వాడీ కేంద్రంలో లైన్ డిపార్ట్మెంట్స్ అందరూ కలిసి లోప పోషణ ను నివారించడం కోసం కృషి చేయాలి అని చెప్పారు . బిడ్డ యొక్క మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత , ఎస్ఎస్ఎఫ్ పి పైన అవగాహన మరియు కిశోర బాలికల రక్తహీనత గురించి వివరించారు. పక్షం రోజుల్లో చేయవలసిన కార్యక్రమాల షెడ్యూల్ తెలియచేశారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు , డిప్యూటీ తాసిల్ సత్తార్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్చన , మండల పంచాయతీ ఆఫీసర్ నాగలక్ష్మి గారు, ఏ పి ఓ సురేందర్ సూపర్వైజర్ ఎం కళావతి, సూపరింటెండెంట్ భవాని , అంగన్వాడీ టీచర్స్ సుజాత, అరుణమ్మ ఫాతిమా, సుస్మిత, లక్ష్మి పాల్గొన్నారు.

బంజారా భవన్‌ను బంజారా సేవా సంఘానికి అప్పజెప్పాలి

నవతెలంగాణ-నాగర్జున సాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ఏఈ. 105 ఇంటిని బంజారా భవన్ ను ఆల్ ఇండియా బంజారా సేవా సంఘానికి అప్పజెప్పాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు ధనావత్ భాస్కర్ నాయక్, రమావత్ రవి నాయకులు డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పటినుండి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పేరుమీద ఉన్న ఏఈ. 105 ఇంటిని కొందరు ప్రైవేటు వ్యక్తులు తమ సొంత లాభాల కోసం ఆక్రమించుకోవాలని చూస్తున్నారని దీనిని ఖండిస్తున్నామన్నారు. రెండు దశాబ్దాలుగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పేరు మీద ఉన్న ఇంటిని ఆక్రమించాలని చూస్తే తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ విషయంలో సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు విచారణ చేసి ఆలిండియా బంజారా సేవా సంఘం వారికే బంజారా భవన్ ను అప్పజెప్పాలన్నారు. వీరితోపాటు బంజారా సేవా సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ కోశాధికారి బనావత్ సక్రు నాయక్ ఉన్నారు.

రజకుల సామాజిక భద్రతకు రక్షణ చట్టం చేయాలి

- రజకవృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య



నవతెలంగాణ-రామన్నపేట

రజకుల సామాజిక భద్రతకై రక్షణ చట్టం చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మండల స్థాయి రజక వృత్తిదారుల సదస్సు స్థానిక లక్ష్మీ నరసింహా స్వామి మినీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. అంతకుముందు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆశయ మాట్లాడుతూ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబాటుకు గురైన రజకవృత్తిదారుల రక్షణ కోసం పాలకులు చిత్తశుద్ధితో పని చేయాలని డిమాండ్ చేశారు. వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న రజకులు పేదరికంలోనే మగ్గుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిలోకి అనేక కార్పొరేట్ కంపెనీలు ప్రవేశించి వేల కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నాయని తెలిపారు.గ్రామీణ ముఖ్య వృత్తుల్లో రజక వృత్తి ప్రధానమైనదని లాండ్రీ, వాషింగ్ మిషన్, ఐరన్ లాంటి పనులలో ఆధునాతన సంతరించుకుంటున్నా ప్రభుత్వాల నుండి ప్రోత్సాహకం అందడంలేదని విమర్శించారు. రజకులకు జీవో 2ప్రకారం 250యూనిట్ల పథకం కింద ఇస్త్రీ చేసే వృత్తిదారులకు విద్యుత్ బకాయిలు ప్రతినెలా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దవాఖానల్లో, గురుకులాలలో, హాస్టల్‌లో, పోలీస్ బెటాలియన్లు, వివిధ దేవస్థానాలు, ప్రభుత్వ వసతి గృహాల్లో కాంట్రాక్టు రజక సొసైటీలకే ఇచ్చే విధంగా జీవో నెంబర్ 102 అమలు చేయాలన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో పొందుపరిచిన విధంగా రజక వృత్తిదారులకి వ్యక్తిగత రుణాలు 10 లక్షలు ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో గతంలో కేటాయించిన ఇనాం, అసైన్మెంట్ భూములకు పట్టాలు పట్టాలి ఇవ్వాలని, వెంటనే పాలకవర్గాన్ని నియమించి బీసీ రిజర్వేషన్లలో ఏబీసీడీ వర్గీకరణ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో రజకులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అన్యాక్రాంతమవుతున్న దోబీఘాట్లను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, జిల్లా నాయకులు బొడ్డుపల్లి లింగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఆవనగంటి స్వామి, మండల అధ్యక్షులు కొండూరి శంకర్, నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, పొన్న ఉప్పలయ్య, వడ్లకొండ రమేష్, బోనగిరి శ్రీను, అక్కెనపల్లి లింగయ్య, అక్కెనపల్లి సైదులు, నడిగోటి రమేష్, బాసాని దుర్గమ్మ, పొట్లచెర్వు శంకరయ్య, గంప సత్తయ్య, దావనూరు గోపాల్, నాంపల్లి బిక్షమయ్య, నడిగోటి పాండు తదితరులు పాల్గొన్నారు. సిపిఎంపుట్టపాక గ్రామ శాఖ పదివేల రూపాయల సరుకులు ఆర్థిక సహాయం చేయడం జరిగింది మైనార్టీ నిరుపేద కుటుంబమైన ఎస్కే రంజాన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబానికి రూ.10వేలు, క్వింటా బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో సీపీఐ(ఎం) కార్యదర్శి పిట్ట రాములు, పుట్టపాక సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు ,మాజీ ఉపసర్పంచ్ వర్కాల చంద్రశేఖర్, గాజుల అంజయ్య, కొంగర మారయ్య, కేసిరెడ్డి యాదవరెడ్డి, పిట్ట గాలయ్య ,రావిరాల మల్లేష్, బోయిన్ మల్లేష్, కేసిరెడ్డి జయమ్మ, సుక్క స్వామి, జోక్ మహేష్, నడికుడి నరసింహ, దొంతగాని అమరేందర్,చెరుకు వెంకటేశం, ఐతరాజు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ప్రసాద్ నాయక్ సహకారం అభినందనీయం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవాసంఘ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నెమ్మికల్ పూర్వ విద్యార్థి, ప్రస్తుత కట్టంగూర్ మండల తహసీల్దార్ జి.ప్రసాద్ నాయక్ రూ.20వేల ఆర్థిక సహకారంతో 300 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో తహసీల్దార్ జి.ప్రసాద్ నాయక్, ఎంఈఓ పి.దారాసింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యంతో ప్రయోజకులు కావాలన్నారు. మంగళ వారం మండలం లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నెమ్మికల్, ఏనుబాముల, ఏవికె తండా, పిఎస్ నెమ్మికల్, దుబ్బ తండ, పీపానాయక్, లాల్ తండ విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్స్, పెన్నులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బంజారా సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తావురియా నాయక్, సూర్యాపేట డివిజన్ అధ్యక్షులు వి .వెంకన్న నాయక్, ప్రధానోపాధ్యాయులు జి. విమల బాయి, పి. రమేష్, విజయ లక్ష్మి, ఉపాధ్యాయులు సైదులు, నాగేందర్, సుకన్య పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-నేరేడుచర్ల

కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో దిర్శించర్ల గ్రామస్తులకు అందాల్సిన 3,08,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం రిలీజ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్న వెంకటరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు.



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దిర్శించర్ల గ్రామానికి చెందిన బాధితులు నన్నే పంగు సైదులుకి రూ.58 వేల చెక్కు, పడిగెపాటి సరోజినమ్మ, సారెడ్డి క్రాంతి రెడ్డి, తక్కల రాకేష్, కందుకూరి సరోజన, కళ్యాణి, కుర్రి వనజాత, పెద్దపంగా సైదమ్మ,బాధితులకి చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్. దిర్శించర్ల కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మోదాల వెంకట సైదులు, మార్కెట్ డైరెక్టర్ పగిడపాటి సైదిరెడ్డి, కుర్రి శీను, నన్నపంగా శీను, మొదల శ్రీనివాస్, జొన్నలగడ్డ గాంధీ మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యం

- తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,



భారత రాజ్యాంగాన్ని కేంద్రంలోని బీజేపీ విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతోందని, రాజ్యాంగం ద్వార సంక్రమించిన ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. మతోన్మాద బీజేపీ లౌకిక దేశంలో కుల, మతాల మధ్య విభేదాల సృష్టించడం కోసం రాజ్యాంగ మార్పు కోరుకుంటుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కళ్లెం కృష్ణా రెడ్డి, దరిపెల్లి వీరన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ మండల కాంగ్రెస్ నాయకులు తొనుకునూరి సైదులు గౌడ్, బంటు బద్రీ,బంటు క్రాంతి, రాజాబహదూర్ రెడ్డి, అనంతుల శ్రీను, ఇరుగు కిరణ్, గుణగంటి వెంకన్న, కుశలవ, సోమయ్య, మురళి, శ్రీకాంత్, ప్రశాంత్ రెడ్డి, సాయి, మడ్డి లింగయ్య, మన్నేం ధశరథ పాల్గొన్నారు.

మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. మంగళవారం కేంద్ర కమిటీ పిలుపుమేరకు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ బొమ్మ వద్ద నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, పిఓడబ్ల్యూ ఉపాధ్యక్షులు సంతోషి, సహాయ కార్యదర్శి జయమ్మ పార్టీ జిల్లా నాయకులు గొడ్డలి నరసన్న, డివిజన్ నాయకులు సయ్యద్, చిత్తలూరు లింగన్న, మోహన్, వెంకన్న, ఐతరాజు పద్మ, కల్పన, గౌరమ్మ, పద్మ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని వెలిశాల కోక్యా నాయక్ తండ, మరియు పట్టణ పరిధిలోని మాలిపురం గ్రామాలలో మంగళవారం ఎమ్మెల్యే మందుల సామేలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి, అమ్మి మోసపోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. వరి ధాన్యం క్వింటాలకు ఏ గ్రేడ్ రకానికి రూ. 2320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ. 2300 మద్దతు ధర లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల తహసిల్దార్ హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్, నాయకులు కందుకూరి లక్ష్మయ్య తిరుమణి యాదగిరి, పత్తేపురం సుధాకర్, హీరూ నాయక్, కిష్ట నాయక్, గిలకత్తుల రాముగౌడ్ పాల్గొన్నారు.

'సెయింట్‌థామస్'లో ప్రమోటింగ్ సెలబ్రేషన్స్ డే

నవతెలంగాణ-పెద్దవూర

మండలం లోని వెల్మగూడెం సెంట్ థామస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆన్వల్ అవార్డ్స్ మరియు ప్రమోటింగ్ డే సెలబ్రేషన్స్ మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల సబ్ ఇన్‌స్పెక్టర్ వీరబాబు,హై కోర్ట్ సీనియర్ అడ్వకేట్ కట్టేబోయిన అనిల్ కుమార్, హాజరై విద్యార్థులకు అవార్డులు అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో క్రీడాకారులను ఎంకరేజ్ చేయడం అభినందనీయం అని విద్యార్థులకి చదువుతోపాటుగా మానసిక దృఢత్వానికి ఆటలు చాలా అవసరమన్నారు.సెంట్ థామస్ స్కూల్ ఏట మార్టిన్ సార్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లు వసతులు కల్పించడం లో మా పాఠశాల ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి పాఠశాల ప్రిన్సిపాల్ సంధు, ప్రధానోపాధ్యాయులు జహీద, ఉపాధ్యాయులు ప్రియాంక, జిస్మి కోట శ్రీనయ్య జాన్ సీ రీను,పద్మావతి,వరలక్ష్మి,ఆశ, శుభశ్రీ రాజశ్రీ,స్వాతి, సంగీత, శ్రీలతరెడ్డి, పద్మ, హిప్సిబా, ధనలక్ష్మి పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు
- ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-మునుగోడు

రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి రైతులకు సూచించారు.మంగళవారం మునుగోడు మండలంలోని, మునుగోడు, కొరటికల్, గూడపూర్,పులిపలుపుల ఊకోండి, కచలాపురం గ్రామాలలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు రైతులు వరి ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన ఏ గ్రేడ్ రకానికి రూ.2320 మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. తాలు, మట్టి పెల్లలు లేకుండా వడ్లు ఆరబెట్టుకొని తీసుకువచ్చి కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సహకరించాలని అన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలకు అదనంగా 500 బోనస్ అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు మందుల బీరప్ప , కొరటికల్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి,పిఎసిఎస్ డైరెక్టర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఉపాధిపనులను పరిశీలించిన వ్యకాస నాయకులు



నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలో బొందుగుల గ్రామంలో ఉపాధిహామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి నీడగాని, అన్నం తినడానికి మంచినీళ్ల సౌకర్యం గాని, ప్రమాదం జరిగితే ఫస్ట్ ఎయిడ్ బాక్స్ కూడా లేదన్నారు..ఎండ తీవ్రతరంగా ఉన్నది వడదెబ్బ జరిగే పరిస్థితి ఉన్నది. కావున ఓఆర్ఎస్ ప్యాకెట్లు,ఆశా వర్కర్ల ద్వారా మెడికల్ కిట్టును అందే విధంగా చూడాలని,అదేవిధంగా పనులు కొలతలు లేకుండా డబ్బులు ఇవ్వాలని ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని రోజుకూలి పెరిగిన ధరలకు అనుగుణంగా 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పని ప్రదేశంలో ఫీల్డ్ అసిస్టెంట్ గాని టెక్నికల్ అసిస్టెంట్ గాని, ఎంపీడీవో గాని సందర్శించి కూలల ఆపద సౌకర్యాలను మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నందున పని ప్రదేశంలో గ్రామ పంచాయతీ నుండి మంచినీళ్ల ఏర్పాటు చేయాలని ఇంతకుముందు పీడీకి వినతిపత్రం అందజేశామన్నారు.గతంలోనే సింగారం గ్రామంలో వడదెబ్బకు బొల్లారం నరసింహా చనిపోయాడన్నారు.వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కట్ట లక్ష్మి మానస ,చింతకాయల రవి, నీలంమధు, ఐదు మల్లయ్య, కూలీలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని వినతి



నవతెలంగాణ-భువనగిరి

ఇండ్లుగా స్థలం ఉండి రిజిస్ట్రేషన్లు డాక్యుమెంట్ లేకపోయినా వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రుణాలు మంజూరు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు పడగెల ప్రదీప్ మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక కాబడిన లబ్దిదారుల ఖాళీ స్థలానికి సంబంధించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని అధికారులు తెలుపుతున్నారన్నారు. పట్టణంలో స్లం ప్రాంతాలు, దళిత కాలనీలో 40 ఏండ్ల నుండి పెంకటి ఇండ్లు ప్రభుత్వమే నిర్మాణం చేయించి అప్పటి నుండి ఇప్పటివరకు అట్టి ఇండ్లలోనే జీవనం కొనసాగిస్తూ అట్టి ఇండ్లకు సంబంధించి మున్సిపల్ నుండి ఇంటి పన్ను, విద్యుత్ పన్ను, నీటి కుళాయిల సంబంధించిన పన్నులు కాగితాల తప్ప రిజిస్ట్రేషన్ దస్తావేజులు లేవని తెలిపారు.స్పందించిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

మున్సిపల్ కార్మికులు సిబ్బంది బాధ్యతగా విధులను నిర్వర్తించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు కాస్మోటిక్ కిట్లను సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ డీఎస్పి రాజశేఖర్ రాజు కమిషనర్ ఎండి యూసుఫ్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల తర్వాత మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు కాస్మోటిక్ కిట్లు అందిస్తున్నామని తెలిపారు 60 ఏళ్లు పైబడిన వారు విధులకు విరామం ఇచ్చి కుటుంబ సభ్యులు కు అవకాశం కల్పించాలని తెలిపారు మున్సిపల్ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సాధ్యమైనంతవరకు అందరి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఆర్టీసీ బస్టాండు మార్కెట్ డాక్టర్ కాలనీలో అపరిశుభ్రంగా ఉంటే అక్కడ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ వెంకన్న, టీపీఎస్ సోమయ్య, అంజయ్య, ఆర్ ఓ జ్ఞానేశ్వరి సానిటరీ ఇన్స్పెక్టర్ , పర్యావరణ ఇంజనీర్ శ్వేత పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో ప్రెసిడెటన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నందు డాక్టర్ చావా ఆసలేష ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా



డాక్టర్ ఆశ్లేష మాట్లాడుతూ సోమ, మంగళవారం పట్టణంలోని హ్యాపీ మీడోస్, ప్రెసిడెటన్సీ స్కూల్ గంజ్ , ప్రసిడెన్సి స్కూల్ తాతా నగర్ నందు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు, చిన్నపిల్లలలో ముఖ్యంగా 5 నుండి 10 సంవత్సరాల వయసు గల పిల్లల్లో అత్యధికంగా దంత సమస్యలు ఉంటున్నాయని దీని గురించి పిల్లలకు మరియు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 1 నుండి 31 వరకు రెండు నెలల పాటు 18 సంవత్సరాల లోపు పిల్లలు అందరికీ కూడా ఉచిత ఓపి సదుపాయం ఏర్పాటు చేశామన్నారు.

గౌడన్నలకు అండగా ప్రభుత్వం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

స్వాములవారి లింగోటం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ తరపున గౌడన్నలకు ఎక్సైజ్ అధికారులు కాటమయ్య రక్ష కిట్స్,రక్షణ పరికరాల గురించి ప్రాక్టికల్‌గా వివరించి గౌడన్నలచే తాటి వనంలో చెట్లు ఎక్కి చూపించడం జరిగిందని ఎక్సైజ్ ప్రొబేషనరీ శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయక్ మంగళవారం అన్నారు. గౌడన్నలకు ప్రమాదవశాత్తు తాడు జారినా ఈ కాటమయ్య రక్ష పరికరాలు ఉపయోగించడం ద్వారా ప్రాణాలు నిలుపుకోవచ్చని వివరించారు.స్వాములవారి లింగోటం, ఆరెగూడెం, చింతలగూడెం, పెద్దకొండూర్, జై కేసారం, పంతంగి, దమేర, డి నాగారం, ధర్మోజిగూడెం మండల పరిధిలోని 116 మంది గీతకార్మికులు శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో ఎక్సయిజ్ సీఐ బాలాజీనాయక్, ఎస్ఐ వీరయ్య, కే.అంజయ్య, ఐ. పాపయ్య, బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ రామారావ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగపర్చుకోవాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని చెరువుగట్టు గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం సమాజంలో ప్రతి పేదవాడు కూడా అందరితో సమానంగా సన్న బియ్యంతో వండిన అన్నాన్ని తినాలనే సంకల్పంతో రాష్ట్రంలో దాదాపు 90 లక్షల రేషన్ కార్డుదారులకు గాను రెండు కోట్ల 10 లక్షల మందికి రేషన్ బియ్యాన్ని సరఫరా చేయడం జరుగుతుందని త్వరలో ఇంకొక 30 లక్షల మందికిరేషన్ కార్డులను సరఫరా చేసి వారికి కూడా సన్న బియ్యాన్ని అందిస్తామనితెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తరుణ్ , సెక్రటరీ గీతాంజలి మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య , పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ సట్టు సత్తయ్య , రేషన్ డీలర్లు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రూ.6లక్షల దుర్వినియోగంపై ఫిర్యాదు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ 32వార్డులోని స్లం లెవెల్ ఫెడరేషన్ (ఎస్ఎల్ఎఫ్) అధ్యక్షులు కె. రమా సభ్యుల రూ.6లక్షల దుర్వినియోగం చేసినట్టు సభ్యులు సుమారు 50 మంది మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్‌కు ఫిర్యాదు చేశారు. ఎస్ఎల్ఎఫ్ లో సుమారు 17 స్వయం సహాయక సంఘాలున్నాయని వారు పేర్కొన్నారు. పట్టణంలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎస్ఎల్ఎఫ్ ఖాతా ప్రారంభించారని తెలిపారు. నాలుగేండ్లుగా సంఘాల సభ్యులు సుమారు రూ.6 లక్షల రూపాయలు పొదుపు చేసి ఇవ్వగా బ్యాంకు రుణాల కోసం బ్యాంకుకు రమ్మంటే ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులు రమా రావడం లేదని, లెక్కలు చూపడం లేదని ఆరోపించారు. 17 సంఘాల సమావేశం ఏర్పాటు చేసి రమన్న రాలేదని పైగా దూషించిందని వారు పేర్కొన్నారు. అలగా జనంతో మాట్లాడను అంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. సభ్యుల పొదుపు సొమ్ము రూ.6లక్షలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మెప్మా టీఎంసి పి. బక్కయ్యను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో షరీఫా, సల్మా ఆసియా, నసీమా, చాంద్ సుల్తానా, ఆశా పాల్గొన్నారు.

కొంపెల్లిలో వైభవంగా సాగిన సీతారాముల రథోత్సవం

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొంపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవమును నిర్వహించిన గ్రామస్తులు మంగళవారం సీతారాముల రథోత్సవం ను గ్రామంలో ఘనంగా నిర్వహి ంచారు . గ్రామంలోకి వచ్చిన సీతారాములుకు భక్తులు ముక్కులను చెల్లించు కున్నారు . ఈ కార్యక్రమంలో శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ వెదిరె విజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ , డోకూరి వేణు , బండ వెంకట రెడ్డి , మోగుదాల శంభు లింగం , డొంకల మారయ్య , నెల్లికంటి యాదయ్య , వడ్డేపల్లి శంకర్ , సుర రమేష్ , వీరమల్ల గిరి , మోగుదాల రాజు , వడ్డేపల్లి దుర్గాప్రసాద్ , బొల్లెపల్లి వెంకన్న , కిరణ్ , శ్రీశైలం , స్వామి పాల్గొన్నారు.



నాయీబ్రాహ్మణ కులస్తులకు సముచిత స్థానం కల్పించాలి

నవతెలంగాణ-చింతపల్లి

నాయీ బ్రాహ్మణ కులస్తులకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలని నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు కానుగుల ప్రదీప్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చింతపల్లి మండలంలో 34 గ్రామపంచాయతీ ఉన్నప్పటికీ ఎంతోమంది నాయి బ్రాహ్మణ కులస్తులు నిరుద్యోగులుగా ఉన్నప్పటికీ, ప్రతి గ్రామంలో రాజకీయంగా నాయి బ్రాహ్మణ కులస్తులు ఏదో ఒక పార్టీ నుండి వారిని వాడుకుంటున్నారని రాజకీయంగా నాయి బ్రాహ్మణ కులస్తులను రాజకీయంగా ఎదగకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాను రాను నాయీ బ్రాహ్మణ వృత్తి కార్పొరేట్ చేతుల్లోకి వెళుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కానుగుల లక్ష్మీపతి,నేలకంటి కుమారు, నరేష్, రాము,శ్రీను, రాజేష్ తదితరున్నారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

బుధవారం | ఏప్రిల్ 09, 2025 | www.navatelangana.com

గర్భిణులు రక్తహీనత లేకుండా చూసుకోవాలి

- సీడీపీఓ లావణ్య



నవతెలంగాణ- చండూరు

గర్భిణులు రక్తహీనత లేకుండా చూసుకోవాలి అని సీడీపీ లావణ్య అన్నారు. మంగళవారం పోషణ పక్షంలో భాగంగా చండూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గర్భిణులు రక్తహీనత లేకుండా చూసుకోవాలన్నారు. ఈ నెల 8వ తేది నుండి 22వ తేది వరకు పోషణ పక్షం కార్యక్రమం జరుపబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బండారి యాదగిరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ యాదమ్మ అంగన్వాడీ టీచర్లు,ఏపిఎమ్ పుల్లయ్య,హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎమ్స్, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన అడిషనల్ పీడీ

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని లెంకలపల్లి,కమ్మగూడ గ్రామాలలో మంగళవారం ఉపాధి హామీ పనులను అడిషనల్ పిడి కే.నవీన్ కుమార్ పరిశీలించారు. ఉపాధి హామీ పనులను,పని మెజర్మెంట్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పని మెజర్మెంట్ పై కూలీలకు అవగాహన కల్పించాలని, వేసవికాలం దృష్ట్యా తాగునీటి సమస్యలు రాకుండా ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా లెంకలపల్లి లో ఉన్న నర్సరీ సందర్శించి నర్సరీలో మొక్కల పెంపకం, నిర్వహణను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏపీడి యామిని, ఎంపీడీవో మున్నయ్య, ఇన్చార్జ్ ఏపీవో వివేక్, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సమస్యలకు నిలయంగా.. సర్కారు దవాఖాన !

మండలకేంద్రంలోని సర్కార్ దవాఖాన పలు సమస్యలకు నిలయంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. తాగునీరు వసతి, మల మూత్రశాలలు, జనరేటర్, విద్యుత్ బల్బులు, ఫ్యాన్లు, పూర్తిస్థాయి మెడికల్ ఆఫీసర్ లేకపోవడం,సిబ్బంది కొరత, అందుబాటులో లేని 108 వాహనం వంటి అసౌకర్యాలతో సర్కార్ దవాఖాన నడుస్తుంది. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ వైద్య ఆస్పత్రులను తీర్చిదిద్దుతున్నామని ప్రభుత్వం చెప్తున్న మాటలకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న వైద్యానికి పొంతన లేకుండా పోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ వైద్యం వాస్తవ పరిస్థితులకు ఆమడ దూరం ఉందని చెప్పక తప్పదు.



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలో 31 గ్రామపంచాయతీలుండగా సుమారు 40 గిరిజన తండాలు ఉంటాయి.ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు మండల కేంద్రంలో ఆరు పడకల ప్రాథమిక వైద్య ఆస్పత్రితో పాటు సబ్‌సెంటర్‌ను నెలకొల్పారు.పీహెచ్‌సీలో రోజు 80 నుంచి 100 మంది ఓపి పేషెంట్లు ఉంటున్నట్లు రికార్డు చెప్తున్నాయి.పీహెచ్సీ పరిధిలో ని పుట్టపాక,సర్వేలు,వాయిలపల్లి,గుజ్జ చిల్లాపురం గ్రామాల్లో మరో ఐదు సబ్ సెంటర్లు ఏర్పాటు చేశారు.పీహెచ్‌సీలో లో ఇద్దరు డాక్టర్లను నియమించగా సబ్‌సెంటర్ కో డాక్టర్ ఇతర సిబ్బందిని ఏర్పాటు చేశారు.కేంద్రం నుంచి ఆయాగ్రామాలు, గిరిజన తండాలు 10 నుంచి 20 కిలోమీటర్ల దూరంలో విస్తరించి ఉన్నాయి.80శాతం గ్రామాలకు మండల కేంద్రం నుంచి నేరుగా బస్సు సౌకర్యమే లేదు.జ్వరం వచ్చినా,అత్యవసరంగా ఆస్పత్రికి రావాల్సి వస్తే 108 వాహన సౌకర్యం లేకపోవడం వల్ల కాలినడక,మోటార్ సైకిల్,ఆటోనో ఎక్కి రావాల్సిందే.తీరా ఆస్పత్రికి వస్తే డాక్టర్లు అందుబాటులో ఉండకపోవడం.ప్రస్తుతం ఉన్న డాక్టర్లు మధ్యాహ్నం 12 గంటలు దాటితే ఓపి ముగించుకొని వెళ్ళిపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎన్నో వ్యయ ప్రయా సలకు ఓర్చి ఆస్పత్రికి వస్తే అందుబాటులో డాక్టర్లు ఉండడం లేదంటున్నారు.ప్రయివేట్ ఆస్పత్రులను ఆశ్రయించక తప్పని పరిస్థితి నెలకొందంటున్నారు.ప్రస్తుతం ఉన్న డాక్టర్లను సాయంత్రం వరకు ఆస్పత్రిలోనే అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరుతున్నారు.పూర్తిస్థాయి మెడికల్ ఆఫీసర్ లేకపోవడం వల్ల రోగులకు సరైన వైద్యం అందడం లేదనే విమర్శలు వినిపస్తున్నాయి.పూర్తిస్థాయి మెడికల్ ఆఫీసర్లు నియమించి 24 గంటలు ప్రభుత్వ వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.ల్యాబ్ టెక్నీషియన్ ఒక్కరే ఉండడం మూలంగా రక్త పరీక్షలు చేయించుకునేందుకు రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు.ఉన్న ఒక ల్యాబ్ టెక్నీషియన్ 10 గంటల తర్వాత రావడంతో రక్త పరీక్షల కోసం వచ్చిన షుగర్ పేషెంట్లు బ్రేక్ ఫాస్ట్ కోసం ఇబ్బందులు పడుతున్నారు.అదనంగా మరొక ల్యాబ్ టెక్నీషియన్ ను ఏర్పాటు చేసి ఉదయం ఏడు గంటలకు ఆసుపత్రిలో అందుబాటులో ఉండి రక్తనమోనాలు తీసుకునే విధంగా చూడాలని రోగులు కోరుతున్నారు.వివిధ అవసరాల కోసం వచ్చిన రోగులకు ఆస్పత్రిలో తాగు నీటి సౌకర్యం లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందంటున్నారు.తాగునీటివసతి ఏర్పాటు చేయాలని రోగులు కోరుతున్నారు.ఆస్పత్రి ఆరుబయట విద్యుత్తు బల్బులు లేకపోవడంతో రాత్రివేళ ఆసుపత్రికి వచ్చిన రోగులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.వెంటనే విద్యుత్ బల్బులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.జనరేటర్ సౌకర్యం లేక పోవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు రోగులు చీకట్లో ఉండాల్సిన పరిస్థితి దాపురించింది.ఆస్పత్రిలో మన మూత్రశాలలు లేకపోవడం వల్ల ఇబ్బందుల గురవుతున్నామని రోగులు ఆరోపిస్తున్నారు.మండలంలో సుమారుగా 40 గిరిజన తండాలు ఉంటాయి. ఒకటి రెండు తండాలు మినహాయిస్తే అన్ని గిరిజనతండాలు మండల కేంద్రానికి 5 నుంచి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి.108 వాహన సౌకర్యం లేక పోవడంతో వైద్య సేవల కోసం గిరిజన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.తక్షణమే 108 వాహనాన్ని అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.పూర్తిస్థాయిలో డాక్టర్‌ను నియమించాలని,ఆరు పడకల ఆసుపత్రిని 30 పడకల ఆస్పత్రి సామర్థ్యం పెంచాలని,రోగుల కోసం మలమూత్రశాలలో నిర్మించాలని,తాగునీరు,విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని,మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

ఆస్పత్రిస్థాయిని బట్టే వైద్యం అందిస్తున్నాం
డాక్టర్-రవీనా



ఆరు పడకల పీహెచ్‌సీ కనుక ఆ స్థాయిని బట్టే వైద్యప్రజలకు సేవలుందుతాయి. పెద్ద ఆస్పత్రుల మాదిరి వైద్యం ఇక్కడ సాధ్యం కాదు.కొన్ని గిరిజనతండాలకు రోడ్డు సౌకర్యాలు లేవు వాళ్ళు రావాలన్నా మేము పోవాలన్నా ఇబ్బంది ఉంది.పీహెచ్‌సీలో నీటి సమస్య ఉన్న మాట కొంతవరకు వాస్తవమే. ఒక బోరు వేస్తే ఆ సమస్యను అధిగమించొచ్చు.మందుల కొరత లేదు. ఆస్పత్రికి వచ్చిన రోగులందరికీ ఉన్నంతలో వైద్యం అందిస్తున్నాం.

భూగర్భ జలాలను కాపాడాలి



నవతెలంగాణ-నూతనకల్

భూసారాన్ని రక్షించి భూగర్భ జలాలను కాపాడాలని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జాల్ తండ గ్రామంలో భూగర్భ జలాల పరిరక్షణపై నిర్వహించిన అవగాహనా సదస్సులో పాల్గొని మాట్లాడుతూ వేసవికాలం ఎండ తీవ్రతకు భూగర్భ జలాలు అడుగంటి పోకుండ నీటి నిలువలు చెక్ డ్యాములు, ఊరకుంటల, నిర్మాణం చేపట్టి నీటి నిలువ సామర్థ్యం పెంచాలని అన్నారు. మత్తుకు మదకద్రవ్యాల వాడకం ద్వారా యువత తల్లిదండ్రులకు భారం కావద్దు భరోసా కావాలి అని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆన్లైన్ దరఖాస్తులను కార్యాలయంలో ఇవ్వాలి

ఎంపీడీవో సునీత

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రాజీవ్ యువ వికాస్ పథకానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసిన ఫామ్‌తో పాటు ఇతర జిరాక్స్‌లను ఇవ్వాలని ఎంపీడీవో సునీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు ఆన్లైన్‌లో 999 దరఖాస్తు చేసుకోగా ఎంపీడీఓ కార్యాలయంలో కేవలం 222 దరఖాస్తులు మాత్రమే ఇచ్చారని తెలిపారు. ఈ అవకాశం ఈనెల 14 వరకే ఉంటుంది కావున ఆన్లైన్ చేసిన ప్రతి ఒక్కరు దరఖాస్తులను వెంటనే కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన శ్రీరాశరత్ యాదవ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మంగళవారం భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకులు శ్రీరాంశరత్‌యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ జాగృతి విషయాలపై చర్చించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని తెలిపారన్నారు.

రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి అన్నారు.



మంగళవారం మండలంలోని అల్వాల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల పంట రుణాలను మాఫీ చేసిందన్నారు. పెట్టుబడి కోసం రైతు భరోసా అందించడంతోపాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి హర్షిత, ఏపిఎం నరసింహ, గిర్దావర్ లక్ష్మీకాంతం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కలసాని చంద్రశేఖర్, గడ్డం సాగర్ రెడ్డి మాజీ సర్పంచ్ వెంకేస్ పాపిరెడ్డి, పాల్ రెడ్డి రాంరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఏఈఓలు, సిసి లు విజయ్, తంగమని, లాలూ నాయక్, రాఘవరెడ్డి, సంఘ బంధం అధ్యక్షురాలు సావిత్రమ్మ, సభ్యులు ముత్యాలమ్మ, మరియమ్మ నిర్మల, పెద్ద కాశమ్మ, లక్ష్మమ్మ, వెంకటమ్మ.తదితరులు పాల్గొన్నారు.

రసాయన శాస్త్ర విభాగంలో పరుశురాం కు డాక్టరేట్ ప్రధానం

నవ తెలంగాణ-నార్కట్ పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం ఆచార్యులు వసంత పర్యవేక్షణలో స్టడీస్ ఆన్ బయో ఆక్టివ్ నైట్రోజన్ హేటరో సైకిల్ సింథసిస్ అండ్ బయోలాజికల్ ఎవల్యూషన్ అంశంపై పరిశోధనకు గాను డాక్టరేట్ డిగ్రీ అందుకున్నారు. ఈ మూలకం అనేక వాపును తగ్గించే ఔషధాల తయారీకి వినియోగించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ పరశురామును అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, ఆచార్య వసంత పాల్గొన్నారు.

పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలి


సూర్యాపేట..

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు
- జిల్లాలో పలుచోట్ల నిరసనలు, రాస్తారోకోలు

నవ తెలంగాణ-సూర్యాపేట

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ.50ని వెంటనే ఉపసంహరించు కోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక నల్లాల బావి సెంటర్‌లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర రూ.50 పెంచడం మూలంగా గ్యాస్ ధర 876 నుండి 905 పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా గ్యాస్ బండ మోపటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏక లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, మేకన బోయిన శేఖర్, పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పార్టీ టూ టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి, నాయకులు చిన్నపంగా నరసయ్య, మేకన బోయిన సైదమ్మ,బొమ్మిడి లక్ష్మీనారాయణ, ఉయ్యాల నగేష్, బోళ్లవెంకట్ రెడ్డి, వట్టె ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.



కోదాడ టౌన్..

కోదాడటౌన్: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, లేనియెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజాఉద్యమాలు నిర్వహిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మిట్టగణుపుల ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక రంగాథియేటర్ చౌరస్తాలో పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ సామాన్యులపై రోజురోజుకు వంట గ్యాస్ ధరలు పెంచుతూ పేద మధ్యతరగతి రైతులపై మోయలేని భారాన్ని మోపుతుందని వారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రజల పక్షాన సీపీఐ(ఎం) రాజీలేని పోరాటాలు చేస్తుందని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్ ప్రజా సంఘాల నాయకులు కలకొండ గురువయ్య ఒట్టే యాదగిరి గోవింద కృష్ణ ఆర్ విజయ్ జి శ్రీను ఎస్ కే సైదా జానీ పాషా బాబు వి శ్రీనివాస్ ఎం గురవయ్య ఏ రవి లక్ష్మణ్ మధు పాల్గొన్నారు.

తుంగతుర్తి: పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజలపై కేంద్ర ప్రభుత్వం మోపుతున్న ఆర్థిక భారం మరింత పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు భారీ రాయితీలను అందిస్తూ,సంపన్నులకు మద్దతుగా వ్యవహరిస్తున్న బీజేపీ ప్రభుత్వం, సామాన్య ప్రజలపై మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినా కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధరను తగ్గించకుండా, మరోసారి భారం మోపిందన్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాలు పేదలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. ప్రజలంతా గళం కలిపి ఈ పెంపును ఖండించాలని, నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు.

ఆత్మకూరు(ఎస్): పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) ఆధ్వర్యంలో మండల పరిధిలోని తుమ్మల పెన్ పహాడ్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య మాట్లాడాతూ అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినప్పటికి దేశంలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరుస్తున్నది అని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ నాయకులు దొంతరబోయిన శేఖర్, ప్రశాంత్, ఆడెపు సురేష్, గంగరాజు, చిన్నబోయిన సతీష్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట జిల్లాలో..
ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- నవ తెలంగాణ కథనానికి స్పందన
- ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవ తెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం నవతెలంగాణ ప్రధాన పత్రికలో ధాన్యం కొనుగోలుకు ఎదురుచూపులు అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. సూర్యాపేట జిల్లాలోని కోదాడ, మునగాల మండలంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా నల్లబండగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సన్న బియ్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. అక్కడ చేసిన ఏర్పాట్లను పరిశీలించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు. అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. అనంతరం బరాకత్ గూడెం గ్రామంలో గల పిఎసిఎస్ వారు ఏర్పాటు చేసిన సన్నధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రోజువారీగా ఎంత ధాన్యం సేకరిస్తున్నారో తప్పకుండా రిజిస్టర్లో నమోదు చేయాలని ఆదేశించారు. కొలత యంత్రాలు ,గని బ్యాగులు, ప్యాడీ క్లీనర్స్ లను పరిశీలించారు. జాప్యం లేకుండా కొనుగోలును వేగంగా చేపట్టాలని కేంద్ర నిర్వాహలకు సూచించారు. కోదాడ డివిజన్లో 68 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రస్తుత సీజన్లో ఇప్పటికి 286 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. దొడ్డు రకం కొనుగోలు కేంద్రాలు 212 సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు 74 ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఐకెపి ద్వారా 137 పీఏసీఎస్ వారి ద్వారా 127 మెప్మా 12 ఎఫ్ పి ఓ 10 మొత్తం 286 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద సంబంధిత అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరిగిన అత్యధికారులపై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ట్రైప్ చేసిన మిల్లుల వారిగా ధాన్యాన్ని దిగుమతి చేయాలని రైస్ మిల్లర్లు ధాన్యాన్ని వెంట వెంటనే అన్లోడ్ చేసుకునే విధంగా క్షేత్రస్థాయిలో పూరసరఫరాల అధికారులు పరిశీలించాలని తెలిపారు కొనుగోలు కేంద్రాలలో సరిపడా టపాల నీళ్ల గని బ్యాగులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి ,సొసైటీ అధ్యక్షులు కొత్త రఘుపతి ,కందిబండ సత్యనారాయణ ,ఆర్డీఓ సూర్యనారాయణ, తాసిల్దార్లు వి. అంజనేయులు, ఆజిద్ అలి,ఎంఏఓ రాజు, ఏఈఓ రేష్మ సీఈఓ కృష్ణ, బసవయ్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు అబ్యాసాన్ని ప్రోత్సాహంచడానికి దృష్టి సారించాలి

నవతెలంగాణ-పెద్దవూర



విద్యార్థులు అబ్యాసాన్ని ప్రోత్సాహంచడానికి ద్రుష్టి సారించాలని మండల విద్యాధికారి తరిరాము అన్నారు. మంగళవారం ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్ సమగ్ర శిక్షణ కార్యక్రమం లో భాగంగా మండలం లోని పోతునూరు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు జెడ్పిహెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో అబ్యాసాన్ని ప్రోత్సాహంచడానికి అవగాహన కల్పించారు. పాఠశాల - లైబ్రరీ, ప్రయోగశాల, నర్సరీ, కిచెన్ షెడ్, ఆట స్థలం, తాగునీరు మరియు పారిశుద్ధ్య సౌకర్యాలు, ఔషధ్ బాగ్, బులెటిన్ బోర్డు మొదలైన వాటి పరిశీలన సందర్శనలు కూడా విద్యార్థులు తెలుసుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్రాం నాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

పోషణ పక్షంకు సహకరించాలి : సీడీపీఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈ నెల8 నుండి 22 వరకు నిర్వహించబడుతున్న పోషణ పక్షం కార్యక్రమానికి మున్సిపల్ పరిధిలో సహకరించాలని మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పీఓ రేఖల మమత కోరారు. మంగళవారం మున్సిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ సమక్షంలో మిర్యాలగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులందరితో కలిసి కన్వర్జెన్సీ మీటింగ్ నిర్వహించారు. పోషణ అభియాన్ కార్యక్రమాలు, పిల్లల యొక్క పోషణ స్థాయిలో వయసుకు తగ్గ ఎత్తు, వయసుకు తగ్గ బరువు, ఎత్తుకు తగ్గ బరువులకు సంబంధించిన ఇండికేటర్స్ ను వివరించారు. మునిసిపల్ పరిధిలోని మెప్మా రిసోర్స్ పర్సన్స్, స్వయం సహాయక సంఘాలను కార్యక్రమం విజయవంతానికి సహకారం అందించాలని కోరారు. సమావేశంలో డిఇఇ వెంకన్న, ఆర్ఓ జి.జ్ఞానేశ్వరి, టీపీఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్లు వెంకటరమణ, ఎండి. జాఫర్, కిరణ్, వార్డు ఆఫీసర్లు, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు పద్మావతి, నజ్మా, బ్లాక్ కో ఆర్డినేటర్ కవితలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నవ తెలంగాణ -నకిరేకల్

పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను నిరసిస్తూ సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని మెయిన్ సెంటర్ లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.అంతకుముందు ఆటోలకు తాళ్లు కట్టి లాగుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి మాట్లాడారు. బిజెపి అధికారంలోకొచ్చిన 12 ఏళ్ల కాలంలో ఇప్పటికీ 20 సార్లు నిత్యవసర ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై విపరీత భారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశభక్తి పేరుతో ప్రజలను నయవంచనకు గురి చేస్తుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మామీరోజు వెంకటేశ్వర్లు, బివి చారి, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బిరెడ్డి సత్తిరెడ్డి, గజ్జి రవి, అరుణోదయ రాష్ట్ర నాయకులు ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఐఎఫ్టియు నాయకులు బొంగరాల నరసింహ, పిట్టల అనిల్, ఏనుగు సత్తిరెడ్డి, బూరుగు సత్తయ్య రామన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఎస్సై

నవ తెలంగాణ-చింతలపాలెం



ఓ వ్యక్తి నుండి రూ.10 వేలు లంచం తీసుకుంటూ ఎస్సై ఏసీబీ అధికారులకు పట్టుపడిన ఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. నల్లగొండ రేంజ్ ఏసీపీ, డీఎస్పి జగదీష్ చందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లాకు చెందిన వర్ల వెంకట్రావు గతంలో చింతలపాలెం మండలంలో 23-10-2024న పీడీఎస్ బియ్యం కొనుగోలు చేస్తూ గతంలో పట్టుబడ్డాడు. అయితే కేసు ఫైనల్ కు రావడంతో ఆ కేసును కొట్టి వేయాలంటే 15వేలు ఇవ్వాలని ఎస్సై అంతిరెడ్డి డిమాండ్ చేశారు. దీంతో వెంకట్రావు రూ.10వేలకు ఒప్పుకొని నల్లగొండ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం ఉదయం పోలీస్ స్టేషన్ సమీపంలోని చర్చి దగ్గర రూ.10 వేలు నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్యాండెంట్‌గా పట్టుకున్నారు. ఇంకా స్టేషన్లో, ఎస్సై ఇంటి దగ్గర సోదాలు జరుగుతున్నాయని, ఇంకేవరైనా ప్రభుత్వ అధికారులు లంచాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పేదవాని కండ్లలో ఆనందం చూడడమే కాంగ్రెస్ లక్ష్యం

నవతెలంగాణ-బొమ్మలరామారం



ప్రతి పేదవాని కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని మర్యాల గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారత రాజ్యాంగ పరిరక్షణకై, స్వతంత్ర సమరయోధులు మహాత్మాగాంధీ లాంటి వారి పై బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టి ఆ మహాత్ముల ప్రతిష్టలను దెబ్బతీయాలని చూస్తున్న బీజేపీ సర్కార్‌కు బుద్ధి చెప్పాలన్నారు. బీజేపీ సర్కార్ రాజ్యాంగం పై చేసిన ఆరోపణలను ప్రజలందరూ అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు ఇంజనీర్లతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం



నవతెలంగాణ-మునుగోడు

బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి మునుగోడు మండలంలోని భూములకు సాగునీరు అందించాలని లక్ష్యంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంగళవారం హైదరాబాదులోని తన నివాసంలో బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ఉరుమడ్ల గ్రామం వరకే ఉన్న బ్రాహ్మణ వెల్లంల లెఫ్ట్ మెయిన్ కెనాల్ ను కిష్టాపురం గ్రామం వరకు 11.5 కిలోమీటర్ల మేర విస్తరించి వీలైనంత ఆయకట్టుకు నీటిని అందించే విధంగా ప్రపోజల్స్ రెడీ చేసి పనులు మొదలుపెట్టాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తులో అవసరం అయితే కిష్టాపురం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మార్చుకొని అక్కడినుండి ఎగువ ప్రాంతానికి లిఫ్ట్ ల ద్వార నీరందించాలన్నారు. కిష్టాపురం వరకు వచ్చే మెయిన్ కెనాల్ తో పాటు కిష్టాపురం తర్వాత ఎంతవరకు వెసులుబాటు ఉంటే అంతవరకు డిస్ట్రిబ్యూషన్ కాలువలు తవ్వడానికి కావలసిన సర్వే, భూసేకరణ పనులు వెంటనే మొదలు పెట్టాలన్నారు.బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టులో సరిపడా నీరు ఉండేలా పానగల్లు ఉదయ సముద్రం నుండి నీటిని తీసుకొని వచ్చే వానకాలం పంటలకు రెడీగా ఉండాలని పేర్కొన్నారు . ఈ సమావేశంలో ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డి ఈ విటలేశ్వర్, ఏ ఈ ఈ నవీన్ కుమార్ లు పాల్గొన్నారు.

ఎన్జీ కళాశాల క్రీడా మైదానంలో అక్రమ డ్రెయినేజీ నిర్మాణం

- బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్

నవతెలంగాణ -క్లాక్‌టవర్

నల్లగొండ పట్టణంలో నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో ప్రహరీ లోపల భాగంలో భారీ ఎత్తున అక్రమ డ్రెయినేజీ నిర్మాణం చేస్తున్నారని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కట్ట శ్రీనివాస్ అన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గా కళాశాల మైధానం ఆక్రమణకు గురవుతుందని, చుట్టుపక్కల కాలనీ డ్రైనేజీ వాటర్ కాలేజీ వాకింగ్ ట్రాక్ పక్కనే నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. నిర్మాణం తక్షణమే ఆపాలని, కావాలనే కొంత మంది నాయకులు, మున్సిపాలిటీ అధికారులు కళాశాల మైదానాన్ని దుర్వియోగం చేస్తున్నారు అని తెలిపారు మున్సిపాలిటీ అధికారులు కళాశాల భూముల విషయంలో జోక్యం చేసుకొని ప్రిన్సిపాల్ అధికారానికి అడ్డుపడుతున్నారని ఈ చర్యలు మానుకోవాలని లేని పక్షంలో బీఆర్ఎస్వీ అద్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తామణి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టీఎస్ జేఏసీ రాష్ట్ర కన్వినర్ కత్తుల వంశీ, బిఆర్ఎస్వి నల్లగొండ పట్టణ అధ్యక్షులు అంబటి ప్రణీత్, బీఆర్ఎస్వీ నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

.మహనీయుల ఆశయాలు ప్రతిభంబించేలా ఉత్సవాలు

ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏప్రిల్ 11 నుండి 14 వరకు నిర్వహించనున్న మహనీయుల జయంతి ఉత్సవాల పోస్టర్‌ను ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ తన కార్యాలయంలో ప్రారంభించారు. ఏప్రిల్ 11న, ఉదయం 6 గంటలకు సమ్మిళిత సమాజం కొరకు ఎం జి యు 5 కే రన్, అనంతరం పానెల్ డిస్కషన్ మహనీయుల అడుగుజాడల్లో సామాజిక మార్పు సమ్మిళిత సమాజం కొరకు మహిళలే సారథులుగా . 12వ తారీఖున విశ్వవిద్యాలయ యువకులకు కెరీర్ అవకాశాలపై అవగాహన, 13న సింపోసియం, 14న సామాజిక పరివర్తనలో విశ్వవిద్యాలయాల పాత్ర పై సెమినార్ నిర్వహించనున్నట్టు తెలిపారు. మహనీయుల జయంతిని ఘనంగా నిర్వహించ తలపెట్టినట్టు వారి భావ స్ఫూర్తిని విద్యార్థుల్లోకి మరింత ప్రభావ వంతంగా తీసుకుపోయే కార్యక్రమాలను రూపొందించినట్లు ఉత్సవాల చైర్మన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఆచార్య కొప్పుల అంజిరెడ్డి డా శ్రీదేవి ఆచార్య వసంత, డా కే ప్రేమ్ సాగర్, సుధారాణి, అరుణప్రియ, డా సబీనా, డా హరీష్ కుమార్, డా శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

డీఆర్‌డీఏకు విరాళంగా ఏసీలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా కెనరా బ్యాంక్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కు రెండు ఎయిర్ కండీషనర్ యూనిట్లు అందజేసినట్లు డీఆర్డీఏ పీడీ నాగిరెడ్డి తెలిపారు ఆ ఏసీలను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌కు అందజేశారు. మరొక ఏసీని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రయోగశాలలో ఏర్పాటు చేశారు.దీని వల్ల మహిళా శక్తి క్యాంటీన్‌లో పని చేసే ఉద్యోగులకు, వినియోగదారులకు అనుకూలమైన వాతావరణం కలుగుతుండగా, ఆస్పత్రి ప్రయోగశాలలో నమూనాల నిల్వ , నిర్వహణకు అనుకూలిస్తాయన్నారు. కెనరా బ్యాంక్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ఉద్దేశిస్తూ డీఆర్డీఏ పీడీ నాగిరెడ్డి కెనరా బ్యాంకు అధికారులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కే.శివరామకృష్ణ, కెనరా బ్యాంకు భువనగిరి చీఫ్ మేనేజర్ మిథిన్‌రాజ్, బ్యాంకు అధికారులు,డీఆర్డీఏ అధికారులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహసీల్దార్

నవతెలంగాణ-నార్కట్ పల్లి



మండల కేంద్రములోని ఔరవాణి కొండపాక గూడెం గ్రామాలలో మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి చౌక ధరల దుకాణాల ద్వారా లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్ వ్యవసాయ అధికారి మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ సట్టు సత్తయ్య పార్టీ కార్యకర్తలు డీలర్లు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టేంతవరకు ఉద్యమిద్దాం

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్



దేశవ్యాప్తంగా జరగనున్న జనగణనలో కులగణన చేపట్టేంతవరకు ఐక్య ఉద్యమాలు నిర్మిద్దామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు. బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడలోని బీసీ జేఏసీ కార్యాలయం జ్యోతిరావు పూలే భవన్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులగణన చేపట్టే వరకు వివిధ రూపాల్లో ఉన్న బీసీ ఉద్యమాలను ఐక్యం చేసి ఐక్య ఉద్యమాలు నిర్మిద్దామని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ పెంచాలని బీసీ హక్కుల సాధన సమితి గత ఐదు సంవత్సరాలుగా చేసిన పోరాట ఫలితంగా ఇటీవల అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టారని అట్టి బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించి షెడ్యూల్ 9లో చేర్చాలని కోరారు. బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో కోల సైదులు, ఎండి.సయాద్, చేగొండి మురళి, చిరంజీవి, దాసరాజు జయరాజు, డి.లింగా నాయక్, చిలకరాజు శ్రీను, లక్ష్మీనారాయణ, జిల్లా యాదగిరి, బంటు కవిత, వలపట్ల వెంకన్న, బ్రహ్మయ్య, కంచి సత్యనారాయణ, ఎర్రయ్య మధుసూదన్ శైలజ, రవి పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

నవ తెలంగాణ -కట్టంగూర్



గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో బి. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. 2020 నుండి 2024 వరకు కార్యాలయ రికార్డులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. వేసవి సందర్భంగా గ్రామాలలో నీటి కొరత ఏర్పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు ఆయన వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెరుమాళ్ల జ్ఞాన ప్రకాష్ రావు,మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతి ఉన్నారు.

మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సాధికారత దిశగా సమాజం

నవ తెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం మహిళా సాధికారత దిశగా పయనిస్తుందని మండల ప్రత్యేక అధికారి నాగమల్లేశ్వర్ రావు, ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం, వైద్య చికిత్సలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో ఈ నెల 8వ తేది నుంచి 22వ తేది వరకు అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే పోషణ పక్షం కార్యక్రమంలో గర్భిణీల, బాలింతల,శిశువుల,కిశోర బాలికల్లో రక్త హీనత,పోషక ఆహార లోప నివారణపై సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్య, సీడీపీఒఉదయ,ఏసీడీపీఓ లు సరళ, శాంతి, వైద్యాధికారి యుగేంధర్, అంగన్వాడీ సూపర్ వైజర్ రజిత, టీచరులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



యోగ కోదండ రామాలయ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ -నకిరేకల్

మండలంలోని నోముల గ్రామంలోని శ్రీ యోగ కోదండ రామాలయం కమిటీని మంగళవారం ధర్మకర్త ముస్కు కృష్ణారెడ్డి లక్ష్మమ్మ సమక్షంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఆలకుంట్ల సైదులు, ఉపాధ్యక్షులుగా భూపతి శ్రీనివాస్, కార్యదర్శిగా కోమటిరెడ్డి జానారెడ్డి, సహాయ కార్యదర్శిగా రాచకొండ శివశంకర్, కార్యవర్గ సభ్యులుగా కొమ్ము రాములు, కోడదల లింగయ్య,కోమటిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి గొలుసుల లింగయ్య, చతరాశి బిక్షపతి, నాగిళ్ల సైదులు, వాడపల్లి సైదులు తోపాటు 17 మందిని గౌరవ సలహా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీని సన్మానించారు.

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలలో కొండేటి చెరువు, ముల్లగూడెం గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నమిల మహేందర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బీఐఎస్ క్వాలిటీ కనెక్ట్ క్యాంపెయిన్‌కు సహకరించిన అధికారులకు ధన్యవాదాలు

నవతెలంగాణ-భువనగిరి

బీఐఎస్ భారత ప్రభుత్వానికి చెందిన నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించే సంస్థ అని, దానిపై అవగాహన పెంచుకోవాలని కంజ్యూమర్ ఆక్టివిస్ట్ కొడారి వెంకటేష్ కోరారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో 'బీఐఎస్ క్వాలిటీ కనెక్ట్ క్యాంపెయిన్'కు సహకరించిన జిల్లా అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 1947లో అప్పటి భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ బీఐఎస్‌ను ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. బీఐఎస్ యాక్ట్ - 2016, సెక్షన్ 17 ప్రకారం 679 వస్తువులపై బిఐఎస్ ధృవీకరణ తప్పనిసరిగా ఉండాలని భారత ప్రభుత్వం చట్టం చేసిందని తెలిపారు.వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం- 2019 ప్రకారం వినియోగదారుల హక్కులకు భంగం కలగకుండా ఉండేందుకు, బీఐఎస్ కేర్ యాఫ్ ద్వారా వస్తువుల నాణ్యత తెలుసుకోవచ్చన్నారు. నాణ్యతపై అనుమానం కలిగితే అదే యాప్ ద్వారా ఫిర్యాదు చేసి నష్టపరిహారం కూడా పొందే అవకాశం ఉందన్నారు. గత నెల మార్చి 27 న శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని 'అమేజాన్ వేర్‌హౌస్'పై బీఐఎస్ అధికారులు దాడి చేసి, బీఐఎస్ అనుమతులు లేకుండా వినియోగదారులకు విక్రయించే ప్రయత్నం చేస్తున్న సుమారు రూ. 50 లక్షల విలువగల వస్తువులను బీఐఎస్ సీజ్ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వినియోగదారుల వాలంటీర్లు తోట సాయి ప్రణీత్, ఆకోజు విరాట్‌లు పాల్గొన్నారు.

పోషణ-పక్షం ను జయప్రదం చేయాలి

- ఎంపీడీవో మున్నయ్య

నవతెలంగాణ-మర్రిగూడ



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి 22 వరకు నిర్వహిస్తున్న పోషణ పక్షం కార్యక్రమంను జయప్రదం చేయాలని ఎంపీడీవో మున్నయ్య అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించిన పోషణ పక్షం కన్వర్జేన్సీ మీటింగ్ లో ఆయన మాట్లాడారు.సరైన పోషణ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమాలు ఉంటాయని, గ్రామాల వారీగా పోషణ పక్షం షెడ్యూల్‌ను వివరించారు.ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్,ఎంఈఓ బిట్టు శ్రీనివాస్,ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత,డాక్టర్ శాలిని,ఏపిఎం వెంకట్రామ్‌పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో చిన్నారికి అక్షరాభ్యాసం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని చలకుర్తి సెక్టారులోని చలకుర్తి-2 అంగన్వాడీ కేంద్రం లో మంగళవారం మల్లెపల్లి శేఖర్, శ్రావణి ల కుమార్తె వర్ష కు అంగన్వాడీ టీచర్ శాంతమ్మ అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు ప్రభుత్వం సరఫరా చేసే బాలామృతం, గుడ్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, నజీర్,శ్రీదేవి, రేణుక,ఆయా పద్మ, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

పెద్దవూరలో మూడు రోజులు ఉచిత ధ్యాన శిక్షణ

నవతెలంగాణ -పెద్దవూర

హార్టు ఫుల్ నెస్ సంస్థమరియు శ్రీ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో నేటి నుంచి మూడు రోజుల పాటు ఉచిత ధ్యాన శిక్షణ మండల కేంద్రంలోని జెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల లో ఉదయం 6 గంటలనుంచి 7.30వరకు నిర్వహించ నున్నారు. 15 ఏండ్లు నిండిన వారంతా ధ్యాన శిబిరంలో పాల్గొనవచ్చని శిక్షణ సంస్థ నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.